UNIVERSAL LIBRARY
OU_204691
UNIVERSAL LIBRARY

స్వాతంత్ర్య కుసుమమాల

ద్వితీయ కుసుమము

# శ్రీగాంధిభారతము

(భాగము II)

## నిర్వాణ పర్వము.

జననీ జన్మభూమిశ్చ। స్వర్గాదపి గరీయసీ
తస్మాత్తయోః పదాబ్జేషు। కావ్యసూనం దదామ్యహం॥
నమామి భారతావని నమామి కర్మసాధని
నమామి పుణ్యరూపిణి। నమామి జ్ఞానదాయిని ॥


రచయిత:-

*Dr. M. Seshacharyulu*
*L. M. & S.*



1949 - 1000 Copies

శ్రీ లక్ష్మీప్రెస్, బందరు.



(*All Rights Reserved.*)

# స్వాతంత్ర్య కుసుమమాల

## ముఖ్యోద్దేశములు

ecked 1965
T 81°6
8kS53 Gu Vol II

1. ఆంధ్ర సారస్వతసేవ

ఆంధ్ర రచయితలసేవ!—వీరు సంఘీభావములేమిచే వారి మనోఫలఫలంబుల ననుభవింపలేకున్నారు— అట్టివారికి నీలైనంతవఱకు సాయమొనర్చుట మా యాశయము—

ఇతర వివరణములు వేఱొకచోట చూడుము—

EDITORIAL BOARD.

శ్రీ కాశీనాధుని పూర్ణమల్లికార్జునుడుగారు—
బం. ఎ. బి. ఎల్. యతస్. యం. ఎల్. ఎ.

" మరంగంటి శేషాచార్యులు—
ఎల్. యమ్. &. యస్.

" అయ్యగారి రామమూర్తిగారు బి—ఎ—యల్—టి—
మేనేజింగు డైరెక్టరు ఆంధ్రసైంటిఫిక్ కంపెనీ,

" అగ్నిహోత్రం విజయసారధి ఆచార్యగారు—
ఆయుర్వేద విశారద.

" ముడుంబి దొడ్డయ్యాచార్యులుగారు
ఆయుర్వేద విశారద.

" అవటపల్లి హనుమంతరావుగారు
ప్రొప్రైటరు. పావనీ ప్రెస్. బందరు.

# తొలిపలుకు.

దయాసత్యశౌచము లనుష్ఠేయములనుట సర్వమతసమ్మతము. అందాదిమ మహింసాతత్త్వము. అది సత్త్వగుణప్రధానము కావున, నద్దానిని సాత్త్వికగుణము లెనిమిదింటను యోగయమాంగములు పదింటను సుజ్ఞానదాయకములు పదునాల్గింటను బరిగణించిన దటుండ నదే సర్వసాధకమనుటకు రాజలక్షణ సప్తకమందుం జేర్కొని, 'అహింసాపరమోధర్మ'యని యుగ్గడించియున్నారు.

అట్టి యీ అహింస, నుద్బోధించిన బుద్ధుండిట భగవానుండనియు ఖండాంతరములందుం గూడ (The Light Of Asia) అనియుం బొగడొందె, నిప్పుడద్దానినే యాశ్రయింపఁజూచిన శ్రీ గాంధిజీకి 'మహాత్మ' బిరుదమొదవెనన్న నబ్బురమేటికి? ఇట్టిలోకైకవిఖ్యాతుని గూర్చి వివరించుటయన దివిటీఁజూప దినేశువెట్టుటయ కాని,

ఆహవమందు బ్రాణముల నారయనొక్కటికొల్లుపోక, సై
దేహిసి గొంచుఁ దెచ్చుపగిదిన్ గద, భారతపారతంత్ర్య మె
ట్లో హరియింపనయ్యె, నిఁక నున్నదె యగ్నిపరీక్షముండనన్
మోహనదాసు నింగెడప, మోక్షము సుస్థిరమెట్టులా నొకో!

యనువిచికిత్సకాకఁ దమ సంఘటనము తేర్చుకుటలో నేసుక్రీస్తునకును మిక్కిలిగా నీతని యశోవల్లరులెల్ల దెసలఁ బ్రాకొని వెల్లివిరియఁ జొచ్చెను. మఱియు నేయవతారమూర్తికిం బ్రాప్తింపనిట్టి జీవించియున్నపుడె నే స్వపరదేశములందుఁ దద్విగ్రహములు ప్రతిష్ఠింపఁబడియుండ, నిపుడపూర్వ దిగ్దేశాసన్నిక్షేపములైయుంట నూరూర నేకాక ఖండాంతరములందును దద్విగ్రహారాధనాదికములు ప్రసంగింపఁబడుచున్న వార్తలు వినవచ్చుచున్నవిగదా.

ఇట్లు సుస్థిరకీర్తియగు నీయుగపురుషుని చరిత్రమునుగూర్చి తెలిసికొనవలెనని మందెందఱనుకొనకుందురు? ఇంక నిప్పటిస్వార్థత్యాగులందెల్ల నగ్రగణ్యులై, 'దరిద్రనారాయణుఁ'డనియెంచ నిజుపేదలలోఁ గలిసిమెలసిన సాధుజీవనమునెఱపి పదరోనిపాట్లువడి బహుళోపవాసరూపమగు తపముఁబలిపి నిజదేశమాతను విశృంఖలఁ జేయఁజాలినట్టియున యీ మేటి, "అపకారికి నుపకారము! నెపమెన్నక చేయువాఁడు నేర్పరి" యన్నచందాన మోఁకఁజూచుచు నైకమత్యము

కొఱకే నిజజీవితమును ధారవోసినవాఁడయ్యెను- అట్టి యీ గాంధిజీ చరిత్రమునకును భారతచరిత్రమునకు నేర్పడిన యవినాభావసంబంధమువల్లనే యీ 'గాంధిభారతము' వెలువడవలసెను- అందును ప్రస్తుతమందఱకుఁ డియులవియఁజేసి యుట్టుడికించినట్టియున 'నిర్యాణపర్వమే' ముందు వెలువడుచున్నది-

ఇఁకరచయితయన్ననో, సంఘసేవా పరతంత్రమతియౌ హూణవిద్యాభ్యాసియొక భిషజ్మణి. ఈతనికలవడిన యీ నైపుణ్యమాను షంగికప్రతిభయేకాని, నిజవృత్తిలో సంఘటించునైనది కేవలబలాత్కార ప్రసూతికాదు. ఏలయనఁ దజ్జనకులు శ్రీమాన్ చినలక్ష్మీనరసింహాచార్యుల వారాంగ్లమున నాంధ్రమునఁగూడఁ బద్యములల్లుచుంటయు, నన్న శ్రీ పార్థసారథి ఆచార్యులుఁగారు నేవేవోరూపకములఁగూర్చుచుంటయు నటుండ నాబాల్యము నస్మదాదులము సతీర్థ్యులము కాఁగాఁదానునేవేవో గణబద్ధమొనర్పఁజొచ్చి యెప్పటివప్పుడు నాకుఁ జూపుచుంటచేత నీతని రచనములందుఁ గ్రమముగా నొందవిన పరివర్తనములకేన సాక్షినౌచున్నాను-

అందును బ్రస్తుత కథావస్తువే కరుణమున కిరవైనదయ్యెను- తానా, కథానాయకునెడ భక్తిభావంబు మీఱఁ బరితాపపూరిత హృదయుండై వ్రాసిన దుదియయ్యె- ఇంక రసోదయమునకుఁ దావలములౌనవి యుండకుండునా? అట్టివి పాఠకులకే పొడకట్టఁదగుఁగాన సిందుదాహరించి విసు వొందవింపను. దేశకాలపాత్రోచితములౌ నానవరణలును బాఠకులకు నచ్చురానివే. గుణగ్రహణ దక్షులౌ విచక్షణులిద్దానింబరికించి యీ కుసుమము శిరోధార్యముగానెంచి యీతని పూనికనింకఁ గొనసాగించెదరు గాత.

అజరానంతదిగంత నిర్మలయశోవ్యాప్తిం బ్రసక్తింప, లో-
కజనారాధ్యము 'గాంధిభారత' మనంగా, నీ'మరంగంటి' వం
శజశేషాహ్వయ కర్తృకంబుచితమాస్థానంబుఁదానొందుగా
త,జయంబబ్బుత, మాసతీర్థ్యునకు, మేధాస్ఫూర్తి పెంపొందుతన్॥

బందరు
10-3-49

ఇట్లు
సుధీవిధేయుఁడు
నాఁడెళ్ళ మేధాదక్షిణామూర్తిశాస్త్రి

# ఉపోద్ఘాతము

ఈ స్వతంత్ర కుసుమమాలయందు ద్వితీయ కుసుమముగా శ్రీ గాంధీ భారతము నిర్వాణపర్వమును బ్రచురించుచున్నాము. భారతదేశము స్వాతంత్ర్యమును సంపాదించుటకు చేసిన శాంతిసమరమునందు మహారథుడుగానుండి, జయమును జేకూర్చిన వీరాధివీరుడు, మహాత్ముడు భారతదేశ దురదృష్టవశమున స్వతంత్రము సంపాదించిన యచిరకాలములోనే దివంగతుడగుట, యపార దుఃఖకారణము. సంతోషముతో ధర్మరాజ్య సంస్థాపనాచార్యుడై, దుర్విషయులోలత్వమునబడి, దారితెన్ను గానక వర్తించు పాశ్చాత్య లోకమునకు, సత్య ధర్మములనే యుత్తమదీపికల నొసంగి, తప్పు మార్గములను త్యజించి సరియైన మార్గములోనికి తీసుకొనిరా బ్రయత్నించినవారిలోనెల్ల నుత్తముడు మహాత్మ గాంధి. అట్టి పురుషోత్తముని వీరునిగా గ్రహించి, యా మహాపురుషుని యుత్తమచెయ్యాల నభివర్ణించు నూతన గ్రంథమును వ్రాయుట మహోత్కృష్ట కార్యము. ఈ కార్యమును జేసి దానిద్వారా దేశమాతారాధన జేయగల్గిన యదృష్టము మా కుసుమమాలకు గల్గుటెంతయు ముదావహము.

అపార చింతాజనకమైన గాంధీమహాత్ముని నిర్వాణ మభివర్ణించినతరువాత, స్వాతంత్ర్య సుగుణలతామతల్లి కాలవాలంబగుచు దేశసేవయే జీవిత యుత్తమాదర్శంబుగ నెలకొల్పుకొని స్వార్థత్యాగజ్యోత్స్నా విరాజిత జీవనముల గడుపుటకై నిశ్చయించి సర్వజీవన వ్యవహారములును మహాత్ముని యుత్తమాదర్శవాసనా విలసితంబైన సామాన్యదైనందిన జీవితములుగ గడుపు, స్వీయకృషి (Self-sufficiency) తృప్తులైన కాంగ్రెసువాసులకు, సకల సభ్యులకు

హాసవర్ణన కళావిశారదుండైన యభినవ నూతమహర్షి శ్రీ గాంధీ జీవితమును వర్ణించి చెప్పుటే యీ గ్రంథము కథావస్తువు. దీని కాధారములు మహాత్ముని స్వీయచరిత్ర, మహాత్ముని సంపాదకత్వ మున బ్రచురింపబడిన 'యంగ్ ఇండియా', 'హరిజన్' పత్రికలు, నిర్యాణ సందర్భమున బ్రచురింపబడిన వార్తలు, వ్యాసములు, ప్రసంగములు. అవి, యివి యననేల ? మహాత్మునిగురించి యీ యుగమున వ్రాయబడిన ప్రసంగ, వ్యాస, జీవిత చారిత్రవాసనా యుతములై ప్రచురింపబడిన, సమకాలిక సర్వవర్ణనములు, భావ ములు, తలంపులు, ఆదర్శములు. ఇవికాక యుగపురుషుల యుత్త మాదర్శ జీవితపద్ధతులను జనసామాన్యమున కుత్తమరీతిని బ్రదర్శించ వలసిన, కవిజనధర్మముకూడనూ, ఈ గ్రంథరచన కుత్సాహము కల్పించినది. ఈ గ్రంథ మెనిమిది భాగములుగలిగి షుమారు 3000 పద్యములతో, భారత దేశ ప్రాచీనపు టౌన్నత్యతత్వమును, ఉన్నతాశయ పతనమును, తన్మూలమున స్వాతంత్ర్యనష్టమును, దిఙ్మాత్రముగా సూచించి, మహాత్ముని స్వాతంత్ర్య సంపాదనా వ్యూహములను తగురీతి నభివర్ణించి, యే పద్ధతు లేవిధమున లోక మున సత్య, ధర్మ, యహింసాస్వరూప నిరూపణమునకు తోడ్పడి, లోకకళ్యాణమే మానవజాతి యాదర్శముగ నుండవలయునని మహా త్మునిచే నుద్ఘాటించబడినదియు, తల్లోకకళ్యాణప్రాప్తియందు, విశ్వ మానవ ప్రేమాసాభ్రాతృత్వములతోగూడిన, మహాత్మ దర్శిత నూతనాదర్శమార్గముతప్ప మరింకొక పంథా లేదనియు— నా అన్యపంథా౽అయనాయ విద్యతే— యని ఘంటారవముజేసి, తృతీయ పురుషార్థవ్యామోహిత లోకమును, దాని నాశనమునుండి దప్పించి, యాదర్శ పరివర్తన మొనరించు పద్ధతులును వర్ణించ బడును. మొగ్గగాయున్న యీ శ్రీ గాంధీ భారతమునుగురించి యింతకంటె నిపుడు వర్ణించుటకు వీలుకాదు; ఔచిత్యమును లేదు.

ఈ గ్రంథమునం దుపయోగించిన భాష, పీఠికంతవరకును, అర్థవైరుధ్యము గల్గునేమో యని యనుమానము తోచని యన్ని తావులయందును, వ్యాకరణ సూత్రబద్ధమైన గ్రాంథిక భాష, ఇంగ్లీషు భాషలోని వాక్యవిరమణ (Punctuation) పద్ధతులు, సరళ భావస్ఫురణకై, కొన్ని కొన్ని చోట్ల నుపయోగించబడినవి. అట్టి స్థలముల కొంచెము సంధి సూత్రములు సడలించ బడినవి. ఆధునిక యాసరములనుబట్టి, యట్టి సంధి సూత్రములు సడలించు టౌసరమేమో, వ్యాకరణ సూత్రవేత్త లాలోచించెదరుగాక.

ఈ పుస్తకమును కుటీర పరిశ్రమలలో ముఖ్యమై, మహాత్ముని దీవనలందిన చేకాగితపు పరిశ్రమయందు తయారు చేయ బడిన స్వదేశి చేకాగితములమీద నచ్చువేయ సాహసించితిమి. మహాత్ముడీ కాగితములయందు గనిన సౌందర్యమును, పాఠకులందరు నీ పుస్తకమునందు గని యానందించ వలయునని యాశించు చున్నాము. శ్రీ మహాత్ముని పునీత పాదస్పర్శ పవిత్రీభూతమైన బందరు నేషనల్ కాలేజీయందీ కాగితములు తయారై యుండుట, మరియు నా కోర్కె ఫలించుటకు దోహదము నొసగుచున్నది.

ఇప్పుడు నిర్యాణపర్వము మొదటిభాగము ప్రచురించు చున్నాము. దీనియందు మహాత్ముని మరణ సమయమునుండి సంచయనము వరకును వర్ణించబడినది. భారతీయనేతల, లోక నాయకుల విషాదవార్తలు తప్ప మిగిలిన భావములు స్వకల్పితములు. ద్వితీయ భాగమునందు, ఫిబ్రేవరి 12, 1948 నాడు అలహాబాదునందు జరిగిన విశేషములును, అపరాధుల న్యాయవిచారణ హంశములును, పర్యవసానమున్ను వర్ణించబడును. న్యాయ విచారణ పూర్తికాకపోవుటచే, రెండవభాగ ప్రచురణ కింకను కొంతకాలము పట్టును

ఈ గ్రంథము నందలి స్ఖాలిత్యములను ప్రేమాపూరిత భావములతో దిద్ది గ్రంథరచనకు తోడ్పడిన విద్వద్వరేణ్యులైన, శ్రీ నాదెళ్ళ మేధా దక్షిణామూర్తి శాస్త్రిలుగార్కి గ్రంథకర్త నమస్కార సహస్రంబు లర్పించుచున్నారు. ఇకముందు రాబోవు భాగములను గూడను వాత్సల్యాను రాగములతో, స్ఖాలిత్య రహితముగా నుండునటుల దిలకించెదరుగాక! ఈ గ్రంథమునందలి బ్లాకు లన్నిటిని, నడిగినంతనె, మన యాంధ్రులు కానప్పటికిని, అధికాభిమాన ప్రేమలతో నుచితముగా నొసంగిన బొంబాయి 'ఫోరము' పత్రికా సంపాదకులగు శ్రీ ఆళ్వాగారికి, గ్రంథకర్త వందనము లందజేయుచున్నాడు. ఈ గ్రంథము నింతకంటెను లలిత స్వరూపగా జేయుటకు నందరు వారి సలహాల దెలియజేసిన కృతజ్ఞతతో నందుకొనెదము.

ఈ గ్రంథమునందలి దోషములను త్యజించి, గుణలవంబుల నేతజ్ఞులు గ్రహించవలయునని గ్రంథకర్త ప్రార్థన. శ్రీ గాంధి మహాత్ముని భక్తబృందమును, దేశభక్తులును, సర్వజనానీకమును, ఈ గ్రంథము నాదరించి, తద్వారా మహాత్ముని యాశయ వ్యాపనకు తోడ్పడవలయునని నిర్మల హృదయులైన దేశభక్తుల నందరిని ప్రార్థించుచున్నాము.

—గ్రంథకర్త

★

## స్వతంత్ర కుసుమమాల

# సంపాదకీయ భూమిక

పై నామముతో హిందూదేశ స్వాతంత్ర్య సముపార్జన జ్ఞాపకార్థముగ, సారస్వత, శాస్త్ర, వైద్య, రాజకీయ, విషయములను గూర్చి నూతన గ్రంథములను వ్రాసి, దేశసేవ చేయు నుద్దేశ్యముతో నీ గ్రంథమాల నారంభించితిమి. దీనియందు సంవత్సరమునకు 400 పుటలకు తక్కువ కాకుండగను, 600 పుటలు మించకుండగనైదు, లేక నారు గ్రంథములు సంవత్సరమునందు ప్రచురించుట మా సంకల్పము. దీనికి సాంవత్సరిక చందాదారుల నేర్పరచుట మా యభిప్రాయము. సంవత్సరమునకు కనీసము 10/ రూ॥ చందా నిచ్చువారు సామాన్య సభ్యులుగను, 15/ రూ॥ చందానిచ్చువారు పోషకులుగను, 25/ రూ॥ చందానిచ్చువారు రాజపోషకులుగను, 116 రూ॥ చందా నిచ్చువారు మహారాజపోషకులుగను, నేర్పాటు చేయబడుదురు. ఈ పుస్తకమునందె వేరొకచోట స్వతంత్ర కుసుమ మాల చందాదారు ఫారము చ్చువేయబడి యున్నది. దానియందు సంతకముచేసి, మీరు కోరిన తరగతియందు మెంబర్లుగాజేరి, ఆ చందాను, ఈ ఫారమును M. O ద్వారగగాని, చెక్కు ద్వారాగాని, పోస్టుద్వారా మీరు అందజేసిన, మీరు, ఈ స్వతంత్ర కుసుమ మాలయందు ప్రచురించు గ్రంథముల నన్నిటిని తక్కువ ఖరీదునకు తెప్పించుకొనవచ్చును.

ఈ స్వతంత్ర కుసుమమాలయందు, ప్రథమ కుసుమముగా స్వతంత్ర యుద్ధమను, నాట్యనాటిక (Dance Drama) ప్రచురించి యున్నాము. అది చిన్న పుస్తకము. ప్రధానముగా భరతనాట్య మభ్యసించు పిల్లలకై వ్రాయబడినది. మన భరతనాట్యమునందు హెచ్చుగ శృంగారరసమునే వెదజల్లుచుందురు. అటులకాక దీని యందు, దేశభక్తి, వీరరసములు చక్కగా ప్రదర్శించుట కనువగు

నట్లు సుందరమైన, నాట్యమున కనువగు పాటలు పద్యములు వ్రాయబడి, ప్రదర్శనయోగ్యమగునట్లుగా నున్నది. పుస్తకము చిన్నదిగా నున్నను, భరతనాట్య ప్రదర్శనము చేయకల్గినవారు చక్కగ నాల్గు గంటలసేపు ప్రదర్శనము చేయగల్గినంత వీలు దీని యందు కల్పించబడినది. వివిధమైన రాజకీయ భావములు దీని యందు నైపుణ్యముగను, భరతశాస్త్ర బద్ధముగను తజ్ఞులైనవారు చేసి చూపించుటకు బహు వీలుగా నున్నది.

ద్వితీయ కుసుమముగా నిప్పుడు శ్రీ గాంధీ భారతమునందు 'నిర్యాణపర్వము' ప్రథమ భాగమును ప్రచురించు చున్నాము. దీనియందు దేడు సుందరమైన బ్లాకులుకూడను, బొంబాయి ఫోరము పత్రికాధిపతుల సానుభూతి మూలమున, ప్రచురింపగల్గినాము. దానికై వారికి మా వందనము లర్పించుచున్నాము. ఈ శ్రీ గాంధీ భారతమునందలి కథావస్తువులను కొంతవరకు నుపోద్ఘాతము నందు సూచించియుంటిమి. ఇది యాధునిక భారత స్వాతంత్ర్య సమర చరిత్రమును, కురుపాండవ యుద్ధమును శ్రీ మహాభారత ముగా బూర్వకవులు వ్రాసిన పద్ధతిని, నాధునిక లోకమునకు నచ్చు నట్లుగా, నవీన చారిత్రిక సంబంధమైన, కథలు, ఉపాఖ్యానములు, నీతులు, శాస్త్రచర్చలు మొదలైనవి కలిగియుండునటుల వ్రాయ బడును. ఇతర దేశ చరిత్రలు కడు రమణీయముగ వర్ణించబడును. దీనియందు గాంధిమహాత్ముడు, భారతమునందలి కృష్ణుని విధము గను, సుభాసుబాబు, దాదావుగా నభిమన్యుని మోస్తరు పాత్రము లును, తదితర కాంగ్రెస్ నాయకులు వారి వారి యుచిత ప్రాముఖ్య పాత్రలను వహించుట సుందరముగను, నుచితరీతిని మీరు పఠింప నున్నారు. ఈ శ్రీ గాంధి భారతము, స్వతంత్ర కుసుమమాల చందాదారుల కందరికిని యితరశాస్త్ర, సారస్వత ప్రచురణముల మోస్తరుగనే పంపబడును. శ్రీ గాంధీ భారతము నిర్యాణపర్వము ఖరీదు 2-8-0 గా యేర్పాటు చేయబడినది. ఈ భాగము 2-8-0

కు కొనినవారికి తరువాత నిర్యాణపర్వము రెండవభాగ ముచితముగ నిచ్చుటయేగాక, స్వతంత్రియుద్ధముకూడను బహుమానముగా నియ్యబడును.

ఈ కార్యము బహుభారమైనది. దీనిని సరిగా నిర్వహించుట కాంధ్రి సారస్వతాభిమానులెల్లరును తగిన ప్రోత్సాహమొసంగవలయునని కోరుచున్నాము.

స్వాతంత్ర్య కుసుమమాలలోని, శ్రీ గాంధి భారతమును మాత్రమే తీసుకొనదలచినవారి సౌకర్యార్థమై శ్రీ గాంధీభారత మెంబర్షిప్పు నొకదాని నేర్పాటుచేసియున్నాము. దీని యొనిమిది భాగములకును సామాన్య పోషకులకు రు 15 లున్ను, రాజపోషకులకు రు 25 లున్ను, మహారాజపోషకులకు రు 116 లున్ను ఏర్పాటు చేయబడినది. ఈ మెంబరుషిప్పు ఫారముకూడను, యీ పుస్తకము నందె అచ్చువేయబడియున్నది. దానిమీద సంతకముచేసి, చందాలను శెక్రటరీగార్కి పంపవలయును. రాజపోషకులకున్ను, మహారాజపోషకులకున్ను అట్టబైండు, లెదరుబైండు చేసిన పుస్తకములు పంపబడును. శ్రీ గాంధీభారతము అన్ని భాగములందును మొత్తము 79 శ్లొకులును, షుమారు 3000 పద్యములును యుండి, ఆధునిక భారత స్వాతంత్ర్య వ్యూహావర్ణనములుగల్గి, పండిత పామర గౌరవాన్వార్హమయి విరాజిల్లుచుండును. ప్రతి లైబ్రిరియందును, ప్రతి సంపన్నగృహస్థ గృహమునందును ప్రేమాభిమానములతో నుండి, బరనయోగ్యమయి స్వాతంత్ర్య జ్యోత్స్నాప్రసారముల నల్దిశల వ్యాపింపచేయగలదిగా నుండునటుల సర్వజనములును తగురీతి ప్రోత్సహించవలయునని వాంఛించుచున్నాము.

ఇట్లు,

మ. శేషాచార్యులు, L. M. & S.

శెక్రటరీ, స్వాతంత్ర్య కుసుమమాల — మచిలీపట్నం.

# Swatantra Kusumamala

(To be Registered.)

1. The objects of the Association are:—

(a) To publish books in Telugu, both original works and translations, dealing with Literature of all varieties Prose, Poetry, Drama, Novel, Biography, Essays, Short stories, Songs, Harikathas, Yakshaganam, Folk songs, etc.,

(b) To publish in Telugu standard works, both original and translation, dealing with Fine Arts-Music, Paintings, Bharata natya, Dance, Sculpture, Photography, Cinema technic, and etc., and to publish, Pictures paintings, Photographs of all kinds dealing with all branches of all the above subjects.

(c) To Publish in Telugu standard works, both original and translations, dealing with all Sciences, Physics, Chemistry, Biology, Botony, Zoology. Geology, Mathematics, Astronomy, Astrology, and etc.,

(d) To publish in Telugu standard works, both original and translations, dealing with all branches and schools of Medical science, Allopathy, Ayurveda, Unani, Siddha, Homeopathy, Naturopathy, and etc.,

(e) To publish in Telugu standard books, both original works and translations, dealing with Geography, History,-Ancient and modern, of India and of all countries of the world.

(f) To publish in Telugu standard books, both original works and translations, dealing with philosophy and religion of all different schools of thought, both ancient and modern.

(g) To publish in Telugu standard books, both original works and translations dealing with Politics, Economics, sociology and including works dealing with the uplift of Harijans and other backward communities and etc., of all different schools of thought, both ancient and modern.

# స్వాతంత్ర్య కుసుమమాల అప్లికేషన్ ఫారం

'స్వాతంత్ర్య కుసుమమాల' సెక్రటరీగార్కి

ఆర్యా!

నన్ను మీ స్వాతంత్ర్య కుసుమమాల గ్రంథమాలకు—

| | | | |
|---|---|---|---|
| మహారాజపోషకులుగ | సం॥కు | రూ 116 | లు |
| రాజపోషకులుగ | ,, | 25 | ,, |
| పోషకులుగ | ,, | 15 | ,, |
| సభ్యులుగ | ,, | 10 | ,, |

చొప్పున జేర్పింపకోరుచున్నాను. సంవత్సర చందా M. O./చెక్కు గా పంపుచున్నాను.

సంతకము

ఎడ్రెసు

చేర్పించినవారి సంతకము.

నంబరు. 4 ౨ ౨

# శ్రీ గాంధీ భారతము అప్లికేషన్ ఫారం

## స్వాతంత్ర్య కుసుమమాల శెక్రటరీగారికి

ఆర్యా,

మీరు, మీ స్వాతంత్ర్య కుసుమమాలయందు ప్రచురించు చున్నట్టి శ్రీ గాంధీ భారతము 8 భాగములకు నన్ను

మహారాజపోషకులుగ రూ 116-0-0

రాజపోషకులుగ 25 0-0

పోషకులుగ 15-0-0

చేర్పింప కోరుచున్నాను. మీకు పంపవలసిన మొత్తము నంతను / లో

రూ ను ఈ అప్లికేషనతో M. O / చెక్కు గా పంపుచున్నాను.

మిగిలిన రూ మీరు రెండవ భాగము పంపునపుడు వి. పి. గా పంపించండి.

[అంతా పంపిన చివర వాక్యము కొట్టివేయుడు]

సంతకము

చేర్పించినవారి సంతకము.

(h) To take steps for improvement in culture of ancient indigenous arts of India—Music and Natya of all varieties that have an abiding value so as to present them to modern times in an appropriate manner.

(i) To publish all such other kinds of works as will conduce to the better culture of Andhra language in all its manifold manifestations.

(j) To publish standard works on all the above subjects useful to the High School and College Classes, post collegiate and research activities of scholars.

(k) To publish books of the same nature as referred to above, some times in English & Hindi and Sanskrit or in any other language as and when occasion requires such publications not to be more than 20% of the total publications both in number and size taken together.

(l) To publish periodicals dealing with one or all of the above subjects.

(m) To buy copyright from authors of all such books as referred to above with an eye to publication and raising the status of Telugu language and literature.

(n) To publish Diaries, Panchangams, Calendars, Note books, Cash books, useful for all professions, Engineers, Lawyers and Doctors etc.,

★

## స్వాతంత్ర్య కుసుమమాల

### తృ తీ య కు సు మ ము

## ఉపచార విధానము

1949 జూలైయందు వెలువడును. దీనియందు, మెడికల్, సర్జికల్, ప్రమాద సమయములయందు చేయు ఉపచార పద్ధతు లన్నియు చక్కగా వర్ణించబడినవి. ఉపచారమునందు పరీక్షకు వెళ్ళువారికి మిక్కిలి ఉపయోగము.

కుసుమమాల మెంబర్లకు— అనగా సంవత్సరచందా ఇచ్చినవారికి 2—0—0.

# గాంధీ భారతము

**అభిప్రాయము : పింగళి లక్ష్మీకాంతం యం. ఏ. గారు**

ఆంధ్ర యూనివర్సిటీ ఆంధ్ర రిసర్చి స్కాలర్ & Ex. Head of the Andhra Language Department.

నా మిత్రుడు, డాక్టరు శ్రీ మరంగంటి శేషాచార్యులుగారు గాంధీ భారతమనుపేర వ్రాయబూనిన మహాత్ముని పవిత్ర జీవిత చరిత్రలో ప్రస్తుతము అచ్చుపడిన నిర్యాణభాగములోని ప్రథమా శ్వాసమును శ్రద్ధతో చదివితిని. లోకపావనమైన గాంధీజీ చరిత్ర, యించుమించు మన జాతిలో, ద్వాపరాంతమున జరిగిన భారత చరిత్రవంటిది. అది యెంత మహోదారమో, ఇదియు నంత మహోదారము. అది యెట్టి ధర్మాధర్మ సంఘర్షణమో, ఇదియు నట్టి ధర్మాధర్మ సంఘర్షణము. ఆ యుద్ధములో ధర్మపక్షమున శ్రీకృష్ణుడు నియంత. ఈ యుద్ధములో గాంధీజీ నియంత. ఇక కొలదికాలములో మహాత్మునిగూడ అవతారపురుషునిగా వర్ణించుచు, కావ్యములు, పురాణములు వెలువడు సూచనలు పొడగట్టుచున్నవి. ఏమో, ఎవ్వరెరుగుదురు, పూర్వకాలమునాటి యవతారపురుషులు కూడ నిట్టి మహాత్ములేనేమో!


ఇట్టి మహనీయుని చరిత్ర వ్రాయుట పుణ్యమును, పురుషార్థమును అనెడి భక్తిభావముతో నా మిత్రుడీ రచనకు నుపక్రమించి యుండును. అంతేగాని, కవియశఃకాంక్షచే గాదనుట స్పష్టము. మొదటినుండియు మహాత్మునియెడ అవ్యాజభక్తి నెరపిన నిష్కళంకపు కాంగ్రెసువాది గనుక, ఈయనకు ఈతలంపు గల్గుట వింత గాదు. అసలు గాంధీజీనిగురించి ప్రసంగించుటకుగాని, ఏమేని వ్రాయుటకుగాని యిట్టి సాధుశీలురే యర్హులు. ఈ గ్రంథమును

మర కాగితముమీదగాక, చేతికాగితముమీద అచ్చువేయుట మరింత పవిత్రముగా నున్నది. పవిత్రమైన చరిత్ర, పవిత్రమైన కవి హృదయము, పవిత్రమైన కాగితము— ఇంతకంటె వాంఛనీయ మేమి కలదు ? నా మిత్రుడు అచిరకాలములో గ్రంథమంతయు పూర్తి చేయునని ఆసించుచున్నాను. లోకము ఈయన సత్సంకల్పమును ఆమోదించునుగాక.

వాల్తేరు R. S.
27-2-1949.

పింగళి లక్ష్మీకాంతం.

★



# విషయసూచిక


| | పద్య సంఖ్య | పేజీ సంఖ్య |
|---|---|---|
| 1. శాంతాశ్రమ వర్ణన | 1 | 1 |
| 2. మహాత్ముని మరణవార్త రేడియోలో విన వచ్చుట | 15 | 4 |
| 3. ఆశ్రమ బాలబాలికలు మహాత్మునిపై విలపించుట | 20 | 5 |
| 4. హంతక దూషణ | 41 | 9 |
| 5. బ్రిటీషు చక్రవర్తి సందేశము | 58 | 11 |
| 6. ,, ప్రధానమంత్రి 'అట్లీ' సందేశము | 60 | 12 |
| 7. ,, పూర్వ ప్రధానమంత్రి విన్సటన్ చర్చిల్ సందేశము | 65 | 18 |
| 8. ,, శెక్రిటరీ ఆఫ్ స్టేట్ ఫర్ ఇండియా– ఎల్. యస్. అమెరీ సందేశము | 67 | 13 |
| 9. కవిశేఖరుండైన బర్నార్డుషా విచారము | 73 | 14 |
| 10. U. S. A. ప్రెశిడెంటు ట్రూమన్ విచారము | 76 | 14 |
| 11. పాకీస్థాన్ గౌర్నరుజనరల్ జిన్నా విచారము | 82 | 15 |
| 12. సర్. రాధాకృష్ణన్ విచారము | 84 | 15 |
| 13. బ్రిటిష్ కార్మిక రాజ్యాంగమంత్రి పెథిక్ లారెన్సు విచారము | 88 | 16 |
| 14. హిందూదేశ ప్రధాన రాజ్యాంగమంత్రి జవాహర్లాల్ నెహ్రూ విలాపము | 91 | 16 |
| 15. మాజీ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీ సరోజిని నాయుడు విలాపము | 98 | 17 |
| 16. హిందూదేశ యుపప్రధాని సర్దార్ పటేలు విలాపము | 110 | 18 |

| | | |
|---|---|---|
| 17. హాస్య వర్ణన | 115 | 20 |
| 18. మహాత్ముని బిర్లాగృహాంగణమున చేర్చుట— అప్పటి దర్శనము | 120 | 21 |
| 19. జాగరణము | 125 | 22 |
| 20. బ్రహ్మముహూర్తము | 136 | 23 |
| 21. ప్రభాతము | 139 | 24 |
| 22. యు. పి. ప్రధాని శ్రీ గోవిందవల్లభపంతు గారు. | 145 | 25 |
| 23. మహాత్ముని యూరేగింపు | 149 | 26 |
| 24. జయజయధ్వానములు | 154 | 27 |
| 25. మహాత్ముని శవమునుగాంచి ఢిల్లీపురకాంతలు విచారించుట, వివిధజనముల తలంపులు. | 163 | 28 |
| 26. మహాత్ముని దేహము రాజఘాటు జేరుట | 188 | 34 |
| 27. చితిపేర్చుట | 192 | 35 |
| 28. సంస్కారము | 200 | 37 |
| 29. రాజాజీ యాగమనము | 201 | 37 |
| 30. పునఃవిచారము, నిర్వేదము | 209 | 38 |
| 31. సర్దార్ పటేల్ విహ్వలత | 228 | 41 |
| 32. జవ్హారు విహ్వలత | 236 | 43 |
| 33. జనుల నిస్పృహ | 238 | 43 |
| 34. ప్రభాతము, రెండవరోజు కార్యకలాపము | 249 | 45 |
| 35. పంచయనము | 261 | 48 |
| 36. దేవదాసు నిర్వేదము | 278 | 52 |
| 37. వ్యంగ్యవిలాపము | 288 | 53 |

# తప్పొప్పులు

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 2 | 10 | నిచ్చట | నిచ్చలు |
| 4 | 7 | నాడో | వాఁడో |
| 9 | 15 | బెట్టకొనియెడ | బెట్టుకొనియెడ్త |
| 10 | 14 | నీయడన్ | నీమెడన్ |
| 12 | 8 | పత్తందె | పత్తెదెం |
| ,, | 27 | రిజత్ర | జరిత్రి |
| 15 | 10 | భావమువీడెన | నభావమువీడ |
| 15 | 13 | | క్వాయిదే అజాము జిన్నా విచారము |
| 19 | 15 | గయుప | గవుటుప |
| 20 | 13 | నేళ్పడు | నేర్పడు |
| ,, | 24 | డేర్ప | దేర్ప |
| 21 | 22 | నయ్యాని | నయ్యావె |
| 22 | 1 | శుథ | శుభ్రి |
| ,, | 15 | పరము | బరమ |
| 24 | 1 | నదీయు | పదిన |
| ,, | 5 | నచరి | నచ్చరి |
| ,, | 20 | తోంచె | దోఁచె |
| 25 | 11 | జల్యాగు | జెల్యాగు |
| 28 | 15 | 6నము | వినమ్రి |
| 30 | 1 | మడవ | తపన |
| ,, | 2 | లవినిన | లలినిన |
| ,, | ,, | ెబుపు | ెరువు |
| ,, | 5 | కలనైత | కలనైన |

| | | | |
|---|---|---|---|
| 31 | 17 | నలీన | నవీన |
| 32 | 13 | జనులు | జనుల |
| ,, | 17 | వథాను | పథాను |
| ,, | 26 | తేష్టితీ | తేష్టిదీ |
| 33 | 22 | మూవన | మూనస |
| 37 | 1 | బుచ్చి | పుచ్చి |
| ,, | 19 | పూర్తిగా | పూర్తి |
| 38 | 7 | సధ్విధి | సద్విధి |
| ,, | 18 | నిలువనీలచి | నిలిచి |
| 39 | 9 | త్రిదయ | త్రితయ |
| ,, | 25 | రాగిచ్ఛటల్ | రాగ్నిచ్ఛటల్ |
| 40 | 7 | తెలంజా | తెల్లంజా |
| ,, | 22 | శాయో—శక్తిశ | శక్తియో—శాశ |
| 41 | 1 | భాష్ప | బాష్ప |
| ,, | 13 | తంబౌభావి | తామానోర్వి |
| ,, | 14 | తివ్వేలు | తిన్వేలు |
| ,, | 18 | ల్బొ ల్బేడిజ్ | ల్బొ ల్బెడిజ్ |
| ,, | 25 | పనాద | విశేష |
| ,, | 26 | వరతవిశ్రి | వరవిశ్రి |
| 42 | 4 | నింవు | నేర్పు |
| ,, | 9 | వృత్తుడి | వృత్తియి |
| ,, | 16 | బుర్ద్వేర్ | బుర్ద్వేజ్ |
| 43 | 16 | భాష్పజ | బాష్పము |
| 44 | 21 | నయస్సు | పయస్సు |
| ,, | 24 | డైరి | డైన |
| 46 | 15 | నునుచె | నునిచె |
| ,, | 16 | మహాత్మ్య | మహాత్మ్య |

| | | | |
|---|---|---|---|
| 46 | 19 | యామునా | గ్రోలనా |
| 47 | 19 | నోషిన | నోషిన |
| ,, | 21 | లుర్సర | లుత్సుర |
| ,, | 26 | యత్రాదగుం | యత్తుందగు |
| 49 | 6 | ఘార్కు | యార్చు |
| ,, | ,, | రేగిర్డి | రేగిర్డి |
| ,, | 11 | హైదవ | హైందవ |
| ,, | 13 | వాసుని | దాసుని |
| ,, | 19 | మంతి | మంత్రు |
| 51 | 13 | బాట | బొట్ట |
| ,, | 22 | ద్రోకో | దొరొ |
| 52 | 8 | మర్దింతా | మర్దితా |
| 53 | 9 | దెప్పు | దెప్పుడు |
| ,, | ,, | వారమా | వారమో |
| ,, | 24 | కందువు | కందవు |

★


# స్వాతంత్ర్య కుసుమమాల

## నాలుగవ కుసుమము

## శ్రీ గాంధీ భారతము

[శైశవ, దక్షిణాఫ్రికా పర్వములు.]

శ్రీ గాంధీజయంతికి తయారగును.

శైశవ పర్వమునందు 1857 ప్రథమ స్వతంత్రయుద్ధ వర్ణనము, దక్షిణాఫ్రికా పర్వమునందు శ్రీ గోఖ్లే, పోలక్, ఫాదర్ ఎండ్రూస్, టాల్‌స్టాయి, లోకమాన్య మొదలైనవారి యుపాఖ్యానములు రమణీయముగ వర్ణించబడును.

మెంబర్లకు ఖరీదు రు 2-0-0

ఇతరులకు 2-8-0

# ది భారత్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

హెడ్ ఆఫీసు : అన్సారీరోడ్డు, ధరియాగంజి, ఢిల్లీ.

పోషకులు :- శ్రీ సేటు రాంకృష్ణ డాల్మియా

అధ్యక్షులు :- శ్రీ సేటు జయదయాంత్ డాల్మియా

జనరల్ మేనేజరు :- శ్రీ జయచండ్ జైన్ ఎం. ఏ.

ఆంధ్ర బ్రాంచి ఆఫీసు :- ఇంపీరియల్ బ్యాంకురోడ్డు, గుంటూరు.

ఏజన్సీ వివయములు తెలియగోరువారు బ్రాంచి మేనేజరు, భారత ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్., గుంటూరుకు వ్రాసి తెలుసుకొనవచ్చును.


---

ఆంధ్రులారా,

ఆంధ్రభాషాసేవ చేయ నుత్సాహపడుచున్న స్వతంత్ర కుసుమమాల పోషకులలో మీ నామాక్షరము లలంకరించుచున్నవా? లేకున్న సత్వరమే మీ నామాక్షరముల స్వాతంత్ర్య కుసుమమాల అప్లికేషన్ ఫారంనందు లిఖింప త్వరపడుడు.

దాక్టర్ వు॥ శేషాచార్యులు L. M. & S.

సెక్రటరీ, స్వాతంత్ర్య కుసుమమాల

మచిలీపట్నం

## Dr. Acharya's
# Digestive Tonic
&
Anti-pyorrhea Tooth liquid.

Apply to—

M. S. Acharya's,
Chemical Works,
Masulipatam.

---

# WEAK NERVES
## NEED THIS PICK-ME-UP



When convalescing after an illness that has rudely shaken your nerves, you need VINOSAN to pull them up immediately.

# VINOSAN
**A TONIC CORDIAL FOR NERVES**

ANDHRA PHARMACEUTICAL WORKS, LTD.
BEZWADA (S. I.)

# జైహింద్ బ్లూబ్లాక్ ఫౌంటెన్ ఇంకు

అన్ని Fountain కలములయందును చక్కగా వ్రాయును.

ఆఫీసు బ్లూబ్లాక్ సిరాకూడా కలదు — ధర సరసము.

M. S. Acharya's
Chemical Works,
Godugupet, Masulipatam.

---


జాగ్రత్త!!

# ఆదగ్గు

మీ ఊపిరి తిత్తులను
బలహీనం చేస్తోంది

కాసాన్ సేవించి కాపాడు కోండి.

దగ్గు నిర్మూలించి తక్షణం మీ బాధ ఉపశమింప చేస్తుంది. కాసాన్ మీ ఊపిరితిత్తులను బలపరచి వ్యాధిక్రిములను రూపుమాపుతుంది. గారడీవలె దగ్గుని మాయం చేస్తుంది.



# కసాన్

మీ ఊపిరి తిత్తులకు రక్ష!!

ది ఆంధ్రా ఫార్మెస్యూటికల్ వర్క్స్. లిమిటెడ్.
బెజవాడ (సౌత్ ఇండియా)

AP. 40 Telugu.

# ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ,

## లిమిటెడ్, మచిలీపట్నం

(స్థాపితము—1925)

జీవిత భీమాతోపాటు అగ్నిప్రమాదము, మోటారు, నౌకా మొదలైన ఇతర భీమాలకు కూడ మంచి ఆకర్షణీయములైన ఏర్పాట్లు గలవు.

**1948లో పూర్తిచేసిన జీవితభీమా వ్యాపారము దాదాపు $1\frac{1}{2}$ కోట్లు.**

ఆస్థులు ఒక కోటి యిరువది లక్షలు మించినవి.

**1947 వాల్యుయేషను బోనస్సు సాలుకి 1000 కి రు. 8 లు.**

ఏజంట్లకూ, పట్టాదార్లకూ చాలా సౌకర్యములుగలవు. వివరములకు మాకు గాని మాయితర ఆఫీసులకుగాని వ్రాయువచ్చును.

మా ఆఫీసులు:— ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, మద్రాసు, జంషెడ్‌పూర్, శికిందా్రబాద్, అనంతపురం, ఎర్నాకులం (కొచ్చిన్), బెల్గాం, బెంగుళూరు, బరంపూర్ (ఒరిస్సా), బెజవాడ, గుంటూరు, విశాఖపట్నం, కోయంబత్తూరు.


ధూర్జటి సుబ్రహ్మణ్యం
ఎం. ఏ., ఎ. ఐ. ఏ., యఫ్. యస్. యన్ (లండన్)
కార్యదర్శి



పుష్పామోదా వివయుతౌ !

నౌమిసద్గుణ ॥

కస్తూరి



దేశకల్యాణ కాంక్షా ।

వి భాజా ॥

గాంధి దంపతీ

## శ్రీ గాంధీ మహాత్ముడు

# గీతాదర్శిత స్థితప్రజ్ఞుడు

భగవద్గీతయందు వర్ణింపబడిన యీ లక్షణముల జేర్చి వానిని యెవి మహాత్ముని యందెట్లు వర్తించునో యీ క్రింద సాంఖ్యయోగము శ్లో॥ 54 మొ॥ 72 వరకు సూచించుచున్నాము:—

అర్జున ఉవాచ :-

స్థితప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ
స్థితధీః కిం ప్రభాషేత కిమాసీత వ్రజేత కిమ్॥ 54

అర్జునుడు :-

స్థితప్రజ్ఞుడేమి మాట్లాడును? ఆయన మనోసమాధి యెట్టిది? ఆయన యేమి మెచ్చుకొనును? ఎట్లు కూర్చుండవలెను? ఎట్లు తిరుగవలెను?

శ్రీకృష్ణభగవాన్ ఉవాచ :

ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్
ఆత్మన్యేవా ఽఽత్మనా తుష్టః స్థితప్రజ్ఞస్తదోచ్యతే॥ 55

కృష్ణుడు :-

మనస్సులో నుండునటువంటి కోరికల నన్నిటిని సంపూర్ణముగా వదలి, తన యాత్మయందే, తన యాత్మచేతనే తృప్తుడై యెవ డుండునో వాడే స్థితప్రజ్ఞుడు.

దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః
వీతరాగభయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే॥ 56

దుఃఖములయందు మనస్సేమియు చలింపక, సుఖములయందు తనను మరచిపోక, ప్రేమను, భయమును, క్రోధమును వదలిపెట్టు వాడే స్థితప్రజ్ఞుడు. వానినే మునియని చెప్పుచున్నారు.

ఉదా॥ దక్షిణాఫ్రికాయందు తెల్లవారు మహాత్ముని చుట్టుముట్టి కొట్టి అవమానములను చేయుట, ఇంగ్లీషు గవర్నమెంటనిన భయము వదలుమనుట, చౌరాచౌరా యుదంతముల అనంతరమున్నరీతి, నవఖాలీలో ఒక్కడే తిరుగుట.

యస్సర్వత్రాఽనభిస్నేహ స్తత్తత్ప్రాప్య శుభాశుభమ్
నాభినందతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా॥ 57

ఎవ్వరు దేనియందును స్నేహము లేక శుభముగాని యశుభము గాని ఏది కల్గిన దానిని, సంతోషభావమును లేక, ద్వేషమును లేక, సమస్థితితో ననుభవించునో వాడే స్థితప్రజ్ఞుడు.

ఉదా॥ భార్య కస్తూరిబాయి, ఆశ్రమమునందు కొద్ది డబ్బును దాచుకొనినదని దండించుట. తన యిష్టమునకు వ్యతిరేకముగా స్వరాజ్యపార్టీ పుట్టినపుడు, తన బుద్ధికి వ్యతిరేకముగా హిందూదేశ విభజనకు నాయకులు ఒప్పుకొనినపుడు, వారితో పూర్వరీతినే వర్తించుట.

యదాసంహరతేచాయం కూర్మోఽంగానీవసర్వశః
ఇంద్రియాణీంద్రియార్థేభ్యః తస్యప్రజ్ఞా ప్రతిష్ఠితా॥ 58

ఏరీతిని తాబేలు దాని యంగములన్నిటిని, అవసరమైనటుల ముడుచుకొని వర్తించునో, అవిధముగనే యింద్రియములన్నిటిని, అవి వర్తించు నింద్రియార్థములలో దగులక ప్రవర్తించుటయందే వాని ప్రజ్ఞయున్నది.

ఉదా॥ క్లిష్టమైన సమస్యల నాలోచించునపుడు, పదినిమిషములు విశ్రాంతి తీసుకొనెదనని, అందరికి నాశ్చర్యము గలుగునట్లు అర నిమిషములో నిద్రపోవుటయు, నియమించుకొనిన 10 నిమిషములు కాగానే, నిద్రలేచి, తీక్ష్ణబుద్ధితో తాము వదలిన చోటునుండి

మూట్లాడ మొదలిడుటయు ఆయనతో సంపర్కము గలవారికందరకు తెలిసినదే.

శ్లో॥ విషయా వినివర్తంతే నిరాహారస్య దేహినః
రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే॥ 59

ఆహారము మూనివేయుటచే, కోరికలకు కారణమైన వస్తువులను వదులుచున్నారుగాని, వాని మీద ప్రేమ వదలుట లేదు. వాని మీద ప్రేమ, ఈ క్షుద్ర బాహ్యవస్తుప్రేమకంటె నుత్తమమైన దానిమీద ప్రేమ కల్గినపుడు వదులుచున్నారు.

ఉదా॥ ప్రాకృతిసహజమైన కోర్కెలను మహాత్ముని మనస్సు మానవప్రేమానిమగ్నమైన సేవయందు మరచెను.

శ్లో॥ యతతో హ్యపి కౌంతేయ। పురుషస్య విపశ్చితః।
ఇంద్రియాణి ప్రమాథీని। హరంతి ప్రసభం మనః॥ 60

ఎంత ప్రయత్నము చేసినను, వివేకియున్నవాని మనస్సును, నింద్రియములు, బహు వేగముగా తమ వైపునకు లాగివేయు చున్నవి

ఉదా॥ మహాత్ముని చిన్నతనమునందలి బ్రహ్మచర్య ప్రయత్న ములు, మాంసభక్షణ ప్రయత్నములు.

శ్లో॥ తాని సర్వాణిసంయమ్య। యుక్త ఆసీత మత్పరః।
వశేహియస్యేంద్రియాణి। తస్యప్రజ్ఞా ప్రతిష్ఠితా॥ 61

ఎవ్వడు, అట్టి యింద్రియము లన్నిటిని స్వాధీనమునందుంచు కొని, నాయందే మనస్సును నిల్పుచున్నాడో, వాడే స్థితప్రజ్ఞుడు.

ఉదా॥ మహారాజుల యిళ్ళకు వెళ్ళినను, మహాత్ముడు తన ఆహార, పాన పద్ధతులను, మహాత్ముడైనతరువాత మార్చుకొనలేదు.

శ్లో॥ ధ్యాయతో విషయాన్ పుంస। స్సంగస్తేషూపజాయతే।
సంగాత్సంజాయతే కామం। కామాత్క్రోధోభిజాయతే॥ 62

శ్లో॥ క్రోధాద్భవతిసమ్మోహః। స్సమ్మోహాత్స్మృతివిభ్రమః।
స్మృతిభ్రంశాద్ బుద్ధినాశో। బుద్ధినాశాత్ప్రణశ్యతి॥ 63

ఇంద్రియ సుఖములమీద ఆలోచననిల్పిన, వానిమీద రాగము సంగము ఏర్పడుచున్నది; ఈ సంగమునుండి కామము, కామము ఫలింపనపుడు

క్రోధము; ఆక్రోధమువలన మోహము; దానివలన జ్ఞాపకము తబ్బిబ్బగుచున్నది; ఈ తబ్బిబ్బులవల్లను బుద్ధి నాశనమగుచున్నది; ఆ బుద్ధి నశించుటచే సర్వనాశన మగుచున్నది.

ఉదా॥ ఇంద్రియ లోలత్వమున నాశనమైనవారి చరిత్రలు; గాంధీమహాత్ముని చరిత్రయందు దీనికి వ్యతిరేక మార్గమున బుద్ధి వికాసము కల్గిన మార్గము స్ఫురించుచున్నది. ఇంద్రియ సుఖముల మీద విముఖతవలన, సంగము తగ్గినది — దాని మూలమున కామము పోయినది: అందుచే క్రోధము తగ్గినది — దాని తరువాత మేధోధారణ వృద్ధియైనది: తదనంతరము బుద్ధి విశేషముగా వికసించినది; బుద్ధివికాసము మూలమున మహాత్ముడగుటకు మార్గ దర్శకుడయ్యెను.

శ్లో॥ రాగద్వేష వియుక్తైస్తు । విషయానింద్రియైశ్చరన్ ।
ఆత్మవశ్యైర్విధేయాత్మ । ప్రసాదమధిగచ్ఛతి॥ 64

ఎవ్వడు రాగద్వేషములు లేక, విషయములయందు, నింద్రియములను చరింప జేసినప్పటికి, ఆత్మను వశమునందుంచి, దాని విధేయతలో వశములో నుంచుకొను చున్నాడో, వాడు ఈశ్వర ప్రసాదమును పొందుచున్నాడు.

ఉదా॥ రాగద్వేషములను వదలి, సామాన్య మానవుడు గడపు సర్వజీవిత వ్యాపారమును, మహాత్ముడు వాత్యగావింపబడు నంత వరకు చేయుచునే యున్నాడు.

శ్లో॥ ప్రసాదే సర్వదుఃఖానాం । హాని, రస్యోపజాయతే ।
ప్రసన్న చేతసోహ్యాసు । బుద్ధిః పర్యవతిష్ఠతి॥ 65

అట్టి ప్రసాదమును పొందినవానికి, సర్వదుఃఖములవలని హాని, పోవుచున్నది— ఆ దుఃఖములు వానికి హానిచేయలేవు. అట్టి ప్రసన్నమైన మనస్సుగలవానికి, బుద్ధివికాసము కల్గుచున్నది.

ఉదా॥ మహాత్ముడు తిన్నగ మాటలాడలేని బ్యారిస్టరుగా ఆరంభించి, ప్రపంచమున అద్వితీయ మనీషావిభాసితుడుగా నగుటకు, ఆయన ప్రతిరోజు కృషిచేసిన, రాగద్వేషము లుడిగి సమానముగా జీవనము గడుపజేసిన యమోఘ ప్రయత్నమే యేమో.

శ్లో॥ నాస్తిబుద్ధిరయుక్తస్య । నచాయుక్త స్యభావనా ।
నచాభావయతశ్శాంతి । రశాంతస్యకుతస్సుఖమ్॥ 66

శ్లో॥ ఇంద్రియాణాంహిచరతాం । యన్మనోఽనువిధీయతే ।
తదస్యహరతిప్రజ్ఞాం । వాయుర్నావమివాంభసి॥ 67

అట్టి సమత (సుఖదుఃఖముల సమత) లేనివారికి బుద్ధివికాసము లేదు. బుద్ధి లేకున్న, సమానభావన లేదు; భావన లేకున్న శాంతి లేదు. శాంతి లేకున్న నిక సుఖమెక్కడ ? మరియు,

ఇంద్రియములయందు వర్తించుచు, ఎవ్వని మనమా యింద్రియములకు వశవర్తినియై యుండునో, ఆ ఇంద్రియములు వారియొక్క ప్రజ్ఞను, గాలి చిన్ననావను నీటిలో ముంచివేసినట్లు, ముంచి వేయును.

ఉదా॥ దుర్యోధనుడు, రోమన్ హిస్టరీలోని మార్కు ఏంటినీ, ఇతర స్వల్ప మానవు లసంఖ్యాకులు.

శ్లో॥ తస్మాద్యస్య మహాబాహో । నిగృహీతానిసర్వశః ।
ఇంద్రియాణీంద్రియార్థేభ్య । స్తస్యప్రజ్ఞాప్రతిష్ఠితా॥ 68

కాబట్టి యెవ్వడు తన యింద్రియార్థములకొరకై యింద్రియములయందు దాను చరించుచున్నను, ఆ యింద్రియములను తాను వశమునం దుంచుకొనుచున్నాడో, వాడె స్థితప్రజ్ఞుడని, యనంత దేహబల సంపన్నుడవైన నీవు తెలుసుకొనుము.

ఉదా॥ ఇంద్రియములను మహాత్ముడు వశమునందుంచుకొనుట విదితము.

శ్లో॥ యానిశా సర్వభూతానాం । తస్యాంజాగర్తిసంయమీ ।
యస్యాంజాగ్రతిభూతాని । సానిశాపశ్యతోమునేః॥ 69

సర్వభూతములును రాత్రి సమయములయందు నిద్రావశులై యున్నప్పుడు, మునియైనవాడు మేల్కొనియుండి, జ్ఞానవృద్ధిని బొందును. భూతములెల్లను మేల్కొని యింద్రియవశత వర్తించు చున్నపుడు ముని, దానిని రాత్రిగా బరిగణించి నిద్రించును.

ఉదా॥ మహాత్ముడు పగలు అప్పుడప్పుడు నిద్రించుటయు కలదు. తెల్లవారుజామున 3 గంటలకు లేచి దినకృత్యము లారంభించు టందరికి తెలిసినదే.

శ్లో॥ అపూర్యమాణమచలప్రతిష్ఠం ।
సముద్రమాపః ప్రవిశంతియద్వత్ ।
తద్వత్కామాయం ప్రవిశంతిసర్వే ।
సశాంతిమాప్నోతి నకామకామీ॥ 70

కొండలమీద గురియు వర్షజలము, సముద్రమున ప్రవేశించు చున్నప్పటికి, ఆ సముద్ర మేవిధముగ మారక యుండునో, ఆ విధముగనే లోక వ్యవహారములన్నియు స్థితప్రజ్ఞునియందు బ్రవేశించుచున్నవి. ఆయనమాత్రము మారక శాంతముగ నుండును. ఆ విధమైన శాంతిని, కామయుతుడు పొందడు.

ఉదా॥ లోకవ్యవహారములను, కష్టములను తీర్చినపుడు A.I. C.C. సమస్యలను తీర్చినపుడు మహాత్ముడు ద్వంద్వాతీతుడుగా నుండుట లోకవిదితము.

శ్లో॥ విహాయకామాన్ యస్సర్వాన్ । పుమాంశ్చరతి నిస్పృహః ।
నిర్మమో నిరహంకారః । సశాంతి మధిగచ్ఛతి॥ 71

కామమును కోరికలనువదలి, నిస్పృహుడై, మమకారమును,

అహంకారమును లేక, ఎవ్వడు సర్వమనుష్యులలోను చరించుచుం డునో, వాడు శాంతిని పొందుచున్నాడు.

ఉదా॥ ఈవిధముగ మహాత్మ గాంధి తన జీవితాంతములోని ముప్పది సంవత్సరములకుపైగ గడపెను.

శ్లో॥ ఏషాబ్రాహ్మీస్థితిః పార్థ । నైనాం ప్రాప్యవిముహ్యతి ।
స్థిత్వాఽస్యామంతకాలేపి । బ్రహ్మనిర్వాణమృచ్ఛతి॥ 72

అది బ్రహ్మీస్థితి. దానిని పొందినవాడెవడు, తిరిగి జీవితవ్యామో హామునందు పడడు. ఈవిధముగనే చివరవరకుండిన అంత్యమునందు బ్రహ్మనిర్వాణమును పొందుచున్నాడు.

ఉదా॥ మహాత్మగాంధి పైవిధముగా జీవితము గడపి అంత్యము నందు సర్వపావనమైన "రామ" నామోచ్చారణంబుతో చనుట యందతాంచినదే. ఆ మహాత్ముడు నిర్వాణమొందకున్న...... నిఃక దాని కర్థమెవరు?

# శ్రీ గాంధి భారతము.

## నిర్వాణ పర్వము.

—: శాంతాశ్రమవర్ణన :—

క॥ శ్రీ గాంధి బోధనములను ।
నాగనములెల్ల యుపశ్రుతధ్యానంబున్ ।
బాగుగ నోవత్సువారలు ।
నాగరిక జనంబులోక ♦ నగరములరిగాన్ ॥

చ॥ వెలసిరి శాంతసంశీలిత ♦ పీనశుభాస్వాయమొప్పచుండగా ।
తొలగిరి సర్వమానవుల ♦ మీదను సోదరప్రేమ జూపుచున్ ।
జలమున సర్వసన్నుతి ప ♦ చారములందు సమప్రవృత్తితో ।
జెలగుచు శాంతనామము ప్రీ ♦ చేతస భావము జూపుచుండగా ॥

ఉ॥ మానవులందు నెక్కుడగు ♦ మన్ననలొందరెయుందు జూపగా ।
బూనరుపుట్టుచేతను సు ♦ పూజ్యులెయాటను పందరా మొదన్ ।
దానుగ జిహ్వాగ్రతుప్పను ని ♦ జంబుగ బావురసాలభూజమున్ ।
మానుగ వేపచెట్టును స ♦ మానజలాప్తి నాత్రినొందవే ॥

ఉ॥ అందరు పాదముల్గలిగి ♦ యున్నతలంబులకేగి, లోపలన్ ।
గ్రిందుగ జ్ఞానశాంతులను ♦ గల్గిన యాపరమాత్మునంశలే ।
ముందుగు నావరోధములు ♦ మోహాగతిన్ సడలించు శక్తియుం ।
దెందో యొకింత భేదమగు ♦ నితంతనందరు దైవరూపులే ॥

చ॥ అనియెదు శాంతతత్పరత ♦ నందరు జాతిమతాదిభేదముల్ ।
గనకయె గాంధిజీపరమ ♦ కారుణికత్వవచః ప్రమత్తులై ।
దివదినమున్ బ్రశాంతియుత ♦ దివ్యసుజీవనయాత్ర తృప్తినుం ।
దమనట బూర్ణగ్రామపు ఘ ♦ నప్రతిరూప విశేషమేర్పడన్ ॥

సీ॥ తొలిజామునన్ భక్తి ♦ తోణుకాడ వైష్ణవ
జనతాది కీర్తనల్ ♦ చక్కఁబాడు।
పాడిమెల్లగ నల్ల ♦ పావనజలముల,
మలినంబు వెడలంగ ♦ జలకమాడు।
ఆడిబీదలపాలి ♦ యమరభూజంబైన,
రాట్నంబు శ్రద్ధదీ ♦ రంగద్రిప్పు।
త్రిప్పియందరుగూడి ♦ తేటగామగ్గంబు,
నాడించి మడతల ♦ నమరనేయు॥

తే॥ గీ॥ నేసి సాత్త్వికాహారము ♦ నియతిదినును।
తినినతర్వాత వార్తల ♦ వినగనేగు।
నేగి, రాత్రుల బడి, విద్య ♦ నెలమిజెప్పు।
జెప్పి కనులార నిద్రించు ♦ జెలిమినొకడు॥

చ॥ తనదు శరీరధారణకు ♦ ధాన్యధనంబు లవెంత యుక్తమో।
యనూవుగ నంతమాత్రమె జనావళిచేకొని, శేషమెల్ల శా।
యనునవి లేనివారి కన - యంబు నొసంగెదరర్థి; సేవయే।
మనుగడకూతయై చెలగి ♦ మంజులశోభ నెసంగదివ్వెనాఁ।

ఉ॥ నాయుది యిద్దియంచెవడ ♦ నన్ బర మెశ్వరుదృష్టినందరుఁ।
బాయక తొక్కరూపమున ♦ వర్ధిలుచుండగ నెట్టులయ్యెఁడుఁ
సాయము ప్రాణిప్రాణికని ♦ నల్పొదరందరటఁ దరిద్రనా।
రాయణుసేవ; నొక్కహితు ♦ రంజిలజేసిన కృష్ణునప్పుచుఁ।

సీ॥ అందరు విప్రులే ♦ యాద్యాశ్రమంబున,
శమదమంబుల జ్ఞాన ♦ సమతనుంట।
అందరు క్షత్రియు ♦ లాయాశ్రమంబున,
స్వాతంత్ర్యనమరాన ♦ జతురులౌట।
వందరు వైశ్యులే ♦ యాయాశ్రమంబున,
సున్నృత్తుల వృద్ధి ♦ గాంచుచుంట।

సందరుశూద్రులే ♦ యాయాశ్రమంబున
కష్టజీవన తత్త్వ ♦ కలనసూంట ॥

తే॥ గీ॥ సత్యరతియును ధర్మప్ర ♦ చారబుద్ధి ।
హింసయెరుగని జీవిత ♦ హితచరిత్రి ।
గలిగి బాపూజీ యాదర్శ ♦ ములనుజాటు ।
యంత్రనిర్మాణ నిలయమా ♦ యాశ్రమంబు ॥

ఉ॥ అచ్చటి బాలబాలికల ♦ హంబును రాత్రియు నెల్లవేళలన్ ।
ముచ్చట భారతాంబికయు ♦ మోఘచరిత్ర బఠించుచుంటచే।
బొచ్చెములేని ప్రేమ పరి♦పూర్ణత నుందురుమాత్మనామమే।
నిచ్చట వాతెరల్ జెలగ ♦ నిస్తుల పుణ్యవిలాసలీలలన్ ॥

సీ॥ సద్గుణలతికలు ♦ చక్కవర్ధిలుతోట,
పున్నెంపు నెలతకు ♦ బుట్టినిల్లు ।
జ్ఞానాగ్నికీలలు ♦ శాశ్రిలుయజ్ఞపుభూమి,
సత్యసీరజమొప్పు ♦ సరసపరసి ।
ఔదార్యమారుత ♦ మలరెడు మలయంబు,
త్యాగజలంబుల ♦ కాశయంబు ।
పూతచారిత్రులు ♦ పొలుపారునిలయు, మా,
నందహంసల పిండు ♦ నాట్యసీమ ॥

తే॥ గీ॥ స్వేచ్ఛనెరజాణకరమున ♦ జెలగముకుర ।
మతుల శ్రీదేవిసవతిగా ♦ నడరుచుండు ।
శ్రేష్ఠసద్గుణయుక్త దా ♦ రిద్ర్యలక్ష్మి
కోలలను నవ్వుచుందురా ♦ బాలురచట ॥

ఉ॥ ఆశ్రమమధ్య మందులను ♦ నందరు సంజలసంతసంబుగా ॥
విశ్రమమొందుచుందురు, బ్రవీణులు గాయకశేఖరుల్గొనన్ ।
విశ్రుతమౌ కృతుల్గొనుచు ♦ బేశలకైలిని గావభోలురై ।
యనఘ ..ుగారగా వినుచు ♦రా..రు రేశయో రొక్కవేళ్క..మె

ఉ॥ దేశముతోనివార్తలువి ♦ దేశపుటూసులు హిందుముస్లిముల్ ।
నాశనమార్గయాయులయి ♦ నల్లడజేసిరి ఘోరకృత్యపుర్ ।
రాశిని గాంధిజీ గెదపరాయిడి ♦ ఢిల్లినిజేయు దీక్షయుర్ ।
ప్రాశనపద్ధతుల్విడియు ♦ పార విషాదపరీతచిత్తులై ॥

ఉ॥ కుంచుచు రోజురోజును న ♦ కుంఠిత శాంతపథానువర్తియే ।
చంచముగా నెసంగెనో, వి ♦ చారణవేనినిగూర్చి ప్రార్థనన్ ।
వింతగబల్కునాడో, యని ♦ వేమరు రేడియొచేరియూర్తితో ।
నందలి బాపుమార్తలను ♦ నందరు మన్ననవించుచున్నెడర్ ॥

చ॥ జనవరి ముప్పదోదినము ♦ సాగెను నల్బదియొక్కదేమనన్ ।
మునుగొని సాజకాలమున ♦ ముందుగనైతగుగంటలాతరిర్ ।
జనములు రేడియోవద ♦ జక్కగదీర్చిరి ప్రీతితోడుతన్ ।
మనములుపొంగగా శిశుస ♦ మాజములాడుచుజుట్టియూగగన్ ॥

మ॥ అటునాయామశోచ మాధ్యమా గుణ సుమం ♦ ధ్యారాగ కాంతిచ్ఛటల్ ।
నటియుంచన్విష్ణువాతసంగతి దివిర్ణాంచత్పతాకంబువ్రా ।
కటమానా నరహిత సభ్రమునునంగా దంపిపోనున్నయు ।
ద్భట బాబూఘునవిగ్రహాంచితశుభస్థానంబునందున్నెడన్ ॥

తే॥ గీ॥ బాపుజీయయ్యొ బాపుజీ ప్రార్థనకును ।
ననుచు నేడ్చెను రేడియో ♦ యందునక్త ।
మనల నారీతిబలుకంగ ♦ మాటరాక ।
యొడ్వసాగెను గోలాయె ♦ నింకనచట ॥

తే॥ గీ॥ ఎవ్వడో మూకగుండ్లను ♦ నివ్వెరపడి ।
జనసమూహముచూడంగ ♦ జాతిజనకు ।
హృదయసీమను ప్రేల్చెను ♦ నదయవృత్తి ।
ఘోరమానేమియనికూడ ♦ గుమిలెదరిట ॥

చ॥ అనిమెడివార్తగెంటుకొని ♦ యయ్యొడబల్కునువక్త యందఱున్
మునిగిరి దుఃఖవార్ధిత మా మోహాన మూర్తికి నింతసేగియున్

జెనటిమెవండొ చేసెనని • చిన్నలు మిన్నులుమీదబడ్డటుల్ ।
వనటనుబొంది యేడ్చిరట • వన్నెలు చిన్నలుదీరనంతటన్ ॥

—• ఆశ్రమబాలబాలికల విలాపము •—

క॥ మనముద్దుతాత • వీరుడు ।
మననాయకమాళినేత • మాన్యుడు ధీరుం ।
డనుపమశీలుడు సాధుడు ।
మనభారత తల్లిపంట • మనకిక లేడా॥

క॥ అపకారికి నుపకారము ।
నెపమెన్నక చేసి చూపు • నేతగ గాంధీ।
బాపూకన్నుల బడడా ।
పాపంబిటు బ్రద్దలౌను • భారతజననీ ॥

క॥ ప్రేమయె జీవితధర్మము ।
ప్రేమయె కల్యాణపథము - ప్రియతమమనుచుం ।
బ్రేమను జీవమువిడచెను ! ।
రామా ! యని బాపుగాంధి- రమ్యప్రేమా

క॥ తల్లీ, పావనచరితుం ।
డుల్లము రంజిల్లజూచు- నుత్తమశీలుం ।
డెల్లరిపై నను బ్రేమను ।
జల్లెడు మాబోసి తండ్రి-చనెనేదిశికిన్ ॥

క॥ మాయన్న మాగురుండును ।
మా యనుపమ శాంతిదూత-మహితాత్ముండున్ ।
మ యోధుడు మామంత్రియు ।
నె య్యార్యతాత నేత-మము నిక గనడా।

క॥ వక్షంబు ట్రాఫికాలో ।
శ బిరంబు పెట్టి- శితసాయకమా

నక్షయ శాంతాహవమును ।
లక్షణలక్ష్యముగజూపు- రాజితదేశదా ॥ 25

క॥ అటుచాంపరాను జనముల ।
కటకట లనుబాపుకొఱకు- గటిసూత్రింబుఁ ।
త్రుటిలోనదాల్చె నెవ్వఁడు ।
పటుతర విక్రమమొసంగ- భానముపొంగఁ ॥

క॥ కనబాఱిన చీకటిగా ।
ల్చిన హీనతలోగలంగు-చెనటులకెల్లఁ ।
వినుత స్వేచ్ఛాదీపిక ।
నొనగూరిచి కాంతినొసగు- నూర్జితుడితడే ॥

క॥ పై పైనపూత మెఱుగుల ।
దీపించు ప్రతీచివిద్దె తెఱవకువకులై ।
మాపూర్వఘనత మఱచిన ।
పాపాత్ముల దృష్టిపథము - బాపినదితడే ॥

క॥ సత్యమహింసయు దలపగ ।
నిత్యము వేదాంతధర్మ- నిలయములనుచుఁ ।
వ్యత్యస్తజీవితులకు న ।
గత్యం బవిరెండటంచు- గఱపినదితడే ॥

క॥ కెయిరాజనములు కాటక ।
భయమున సుంకంబులేక- పాఱినవారిఁ ।
స్వయముగ ధైర్యముగఱపుచు ।
జయమిచ్చిన శాంతిసేన- సామియితండే ॥ 30

క॥ జనములసాయము లేకయె ।
మననేరదు సైన్యబలము-మాన్పతికున్నఁ ।
గనుక ననహాయపద్ధతి ।
జనుడని స్వాతంత్ర్యపథము- జాటినదితడే ॥

క॥ పాపపుభీతి యెఱుంగక ।
యేపునలోకంబునెల్ల- నేలుచుధర్మం ।
బోపని రాక్షసరాజ్యము ।
నూపిన యానూత్న రావ- ణోత్తముడితడే ॥

క॥ ధనమొక పురుషార్థము కా ।
దనయవసరములనుమించు- ధనమునెవండే ।
నొసగును దరిద్రనారా ।
యణసేవకునై యొసంగ-ననినదితండే ॥

క॥ మనసిజు గెలిచితిమనుచును ।
వనములవాసంబు జేయు- వాసియు దేయా ।
యనుచును సంసారంబున ।
మనుచుండియు లోకసేవ-మలగినదితడే ॥

క॥ పదివేలయదువులొక్కట ।
నెదురుగ కృష్ణుండొకండె- యీ యాడెయొప్పెన్ ।
పదియును ముప్పదికోటుల ।
మొదలను వెలుగొందెగాంధి- యెనలేనిప్రభన్ 35

సీ॥ ఆత్మగౌరవహీన ♦ మగు దీనమనముల,
నాభిజాత్యమునాటె ♦ నధికశక్తి ।
స్వార్థపరాయణ ♦ స్వాతంత్ర్యరహితుల,
స్వేచ్ఛానురక్తుల ♦ జేసెయుక్తి ।
ఐశ్వర్యమదమున ♦ నడరెడుధనికుల,
నేన్నష్టజీవుల ♦ నేశ్వరశక్తి
మూర్ధాభిషిక్తుల ♦ మోహితస్వాంతుల,
గాజేసె సత్యవా ♦ గ్జాలదీప్తి

తే॥ గీ॥ పిరికిపందల నబలల ♦ భీరువులను ।
చెక్కుచెదరని వీరుల ♦ శ్రేణిజేసె ।

ఎత్తైమాణిక్యసంతతి ♦ మృత్తునుంచి।
మఱపురాడే మహాత్ముండు ♦ మాకు నెపుడు॥

సీ॥ పరదేశయంత్రాల ♦ స్వాధీనులగువారి,
వడుకురాటంబుల ♦ వైపుద్రిప్పి।
పాశ్చాత్య విద్యాభి ♦ భవమైనదృష్టిని
జాతీయవిద్యపై ♦ జనగజేసె।
వృత్తులుపోయిన ♦ విత్తవిహీనుల,
కయిపల్లె కయిపనుల్ ♦ కలుగజేసె।
ఉల్లాసముగ దేశ ♦ కల్లోలముల జూచు,
దుర్మార్గనేతల ♦ దొలగద్రోచె॥

తే॥ గీ॥ నెలుకపైపిల్లి బిల్లిపై ♦ నెలుకదించి।
జాతిలోపలికలతల ♦ సరణిమాన్పె।
నరయ నీశౌర్య శూరత ♦ మఱువగలమొ।
మఱపురావన్న శ్రీగాంధి ♦ మాకునీవు॥

సీ॥ వేదాంతమణిరాశి ♦ విమలకాంతులగప్పు,
ప్రాచీనభావ్యార్థ ♦ రజముబాప।
గుణతత్త్వమూలమౌ ♦ కుజము చాతుర్వర్ణ్య,
మనుభావమున్ననా ♦ తనులకీయ।
పశుబలదుర్వార ♦ పర్వతకులిశంబు,
ధర్మంబు పాశ్చాత్య ♦ తతికినీయ
పారతంత్ర్యభీల ♦ ఫణిరాజగారుడం,
బీ ప్రేమమాహాత్మ్య ♦ మెఱుగజేయ।

తే॥ గీ॥ గలినిటవతారమొందిన ♦ కల్కిమూర్తి।
కోపసమవర్తి శాంతసా ♦ ద్గుణ్యమూర్తి।
సత్యమాధుర్య మోహిత ♦ సాధుకీర్తి।
మముల విడనాడిపోయితే ♦ మాన్యమూర్తి॥

క॥ ఆ శీలం బా తేజం
బా శుద్ధాంతఃకరణము • నా త్యాగం బా
యాశారహితత దక్షత
యాశతృవిహీనతత్త్వ • మన్యుల గలదే॥
గీ॥ అనుచు గాంధీమహాత్ముని • యమల సుగుణ
వైభవస్తోత్ర కలనను • వఱల గడపి
యంత దనివినొందక వేగ • మతని జంపు
హంతకుని గూర్చి జనులిట్టు • లనిరి వంత॥ 40

—• హంతక దూషణ •—

చ॥ అరనిముసంబులోనను న • రాంబురుహాక్షుని కన్నుమూయగా
గరకరి చేసినాడవుర • కష్టుడ! దుర్మద! నీడనొడ్డకుఁ
చిరముగ నిచ్చు చున్నదని • తియ్యరసాలము చేతులార నే
నరకితి వేమిపాపము వి • నాయక తమ్ముడ బుద్ధిహీనుడా॥
ఉ॥ తల్లిని దండ్రిబిడ్డలను • దారగుణాలయ భార్య బంధులిం
కెల్లర బొట్టుబెట్టకొని • యేడ్చెరబేరములాడు ద్రోహులన్।
జల్లనిపవ్వకాంతులను • జల్లియపారశమంబు జూపగా।
నుల్లము కూర్రతం దాలగ • నుఱుముటన్నను సైపవైతివే॥
ఉ॥ చేసితిబో ఘనుల వినియు • నీయనుకూర్రిపుగార్యమీయెడన్।
బూసినదివ్య పుష్పమయ • భూజము నేటునగూల్చితీయెడన్।
వేసిన సత్యప్రేమలను • పిందెలవన్నియునన్ని తావులన్।
వాసియువన్నె గాంచుతఱి • వాడగజేసితివేల పాపుడా॥
ఉ॥ అంచితశాంతివంతమయి • యబ్జసమానవిలాసయుక్తమై।
మించెడి సౌధరాజమగు • మేల్మికడానిహారరంగిలీనున।
ర్త్యంచిత 'బాజి'యాయనగ • భాసిలుహార్మ్యము జ్ఞానలోకమం।
దెంచక స్తంభవక్రితకు • నీవిధి సౌధవినాశమొంచెదే॥
ఉ॥ ఇంతవిశాల భూమిపయి • నించుకపాలనుదావి పళ్ళనో।
క్కింతమెసంగి లోకముల • గీములడంగను శాంతిగీతికల్।

చింతలబాపబాలుకుడు ♦ చెన్నగు కీరకిశోరి నెట్టులన్ ।
వింతగగోరి కొట్టితివి ♦ వీర్యమె! నీమది చల్లనాయెనే॥ 45

ఉ॥ ఎప్పుడు నిన్ను జూడఁడట ♦ యించుకయాముకాశీశదృష్టులన్
విప్పుచు నీశరీరమును ♦ వీకణ చేసిన నీదు చేరితో।
నిప్పగిదిన్ నిశాచరుల ♦ కీడగు కార్యము చేయ నేర్తువే? ।
మెప్పున నీదుచిత్తమది ♦ మెల్లన నీగయి పాఱికుంటునే! ॥

ఉ॥ శత్రులు లేరు నాకనుచు ♦ సర్వజనంబుల నొక్కరీతిగా।
మిత్రిత జూపి వైరుల న ♦ మేయకృపాంబుధి నోలలాడ న।
న్మిత్రుల జేయు నీగురుని ♦ పేరిమ ప్రవాహములో మునింగి లో।
కత్రియపూజ్యు నిన్నరుణ ♦ గాంచెడివానిని దుంచినాడవే॥

ఉ॥ తన్ను వరించి వచ్చు వనిత ♦ తన్వుల స్మేరవిలాసలాలనన్।
మన్నన జేసి తన్నవట ♦ మానవదేహుడు కృష్ణుడయ్యెడన్।
గ్రన్నన క్రూరశత్రుల ని ♦ కారములంగను పూరుషావళిన్।
దిన్నని సత్యవాక్యముల ♦ దిద్ది మహాత్ముడు వెల్గునీయడని।

చ॥ ఎఱుగక చేసినాడవుర ♦ యీభువి దేహము లేకయున్నచో।
డఱుకున దేశదేశముల ♦ ధన్యుడు గాంధి ప్రబోధశక్తితో।
చిరముగ జల్లిపోయినయ ♦ దీర్ణకృపాప్తియు సత్యరక్తియున్।
దరతరముల్ ఫలించుటలు ♦ దారపు సస్యపరంపరావళుల్॥

ఉ॥ ఎన్నిదినంబులాయెనొకొ ♦ యింతిని రాజ్యము బాసి బాధతే।
యున్నర లోకమందె చట ♦ నెందు సదృశ్యమొ సంప్రగంకణం।
బున్నతిగట్టుబుద్ధుడట ♦ బోధిమహీజపు జాయబల్కగా।
నన్నియు నీతఱిన్ మరల ♦ నల్లన నీరిక లెత్తగాంచవే॥ 50

శా॥ ఏదో దేశమునందు నెచ్చటనొ యొం ♦ టేదుష్టపంకంబునన్।
వైదోడేరుము లేక కన్యగనగ ♦ ష్టాలెన్నియో యోర్చియున్।
వేదవ్యాఖ్య వసూక్తిదీపిక భువిన్ ♦ వెల్గించు సత్కీర్తి సం।
పాదిన్ని స్త్రునిసిల్వ చావెయడగిం ♦ పంజాలెనే చూడుమా॥

చ॥ చదువొకయింత లేకయును ♦ శక్తిపదాంబుజ పూజసల్పిలో।
విదితగతిన్ దదంబశుభ ♦ వేషముదాల్చి ధ్యానరక్తిచే।
నుదితసమస్తవేదియగు ♦ నుజ్జ్వలధీమణి రామకృష్ణుడే।
యదియరయంగ నద్దకయ ♦ యాత్మవివేకము చాటడేదికల్

మ॥ అదెయాకాశమునందునిగ్గనుచు ♦ నాహా! యింతయేనా? త్వదీ।
యదయాహీనసహింసమార్గబలమ ♦ య్యాయంబు గేలించునా।
సుదయాసాంద్రుని బాపూజీగ సవాశో ♦ శుభ్రాంశురాగద్యుతుల్।
విదళింపన్ వెలుగొందె నిర్మలతపో ♦ విద్యావిరాజత్ప్రభన్॥

చ॥ జడముయి ఘూర్ఘురంబనను ♦ సారవిహీనపు డొక్కతేరు నీ।
యెడనజరంబు, సారమయ ♦ మెన్నన నామయసత్యప్రేమలో
క్కడబరవన్ సహింపదని ♦ యిచ్చితె తమ్ముడ సూక్ష్మదేహమీ
వసుగునకంచు నల్లదియె ♦ వందనమిచ్చెదు బోసి నవ్వులో॥

శా॥ హా రామా యని నీరివాల్యరు ధ్వనిన్ ♦ వ్యాకీర్ణమై గాంధిజీ
నోనారన్ దగ నీహృదంతరమునం ♦ మున్నోల్లు చిద్రూపునన్
స్ఫారోదారతటిల్లతాయుతవిరా ♦ జన్నీలమేఘాకృతిన్
పేరం బిల్చుచునయ్యె లీనమటు త ♦ త్ప్రేమానుసంధానతన్।

ఉ॥ కోపముచేత గొట్టితివి ♦ కొంకక దానఫలించెనేమి? సం।
తాపము నీకుదక్కె నిక ♦ ధారుణియుండెడి యంతదాక నీ
పాపము గర్వ్యమానకను ♦ భారతజాతి శిరంబు నెత్తగా।
నోపదుగా; యిక్కైనగదు ♦ నొప్పెడియాత్మబలంబెఱుంగుమా

తే॥గీ॥ అనుచు నీరీతి వాపోయి ♦ యధికదుఃఖ
వీచికబలోన మదితప్పి ♦ విహ్వలులయి
తేలువారికి రేపియో ♦ తీరములను
మృదులరవమిట్లు వినవచ్చె ♦ మదులు కరుగ॥

వ॥ బ్రిటిషుచక్రవర్తి హిందూదేశ గవర్నరుజనరల్ లార్డుమౌంటు
బాటనునకిట్లు సందేశ మురికించె.

ఆ॥వె॥ రాణి నేను మిగుల ♦ రట్టును జెందితి
మనుచు తెలుపు సకల ♦ హైందవులకు
మీవిపత్తు దెచ ♦ మేరయే లేనిది
మీకెయనగ నేల ♦ లోకమున కె॥

వ॥ బ్రిటీషు మంత్రిశేఖరుడైన అట్లీ రేడియోయందు దుఃఖించుచు నిట్లు ప్రసంగించెను.

సీ॥ హిందు దేశమునందు ♦ హితము మీరజపించి
యఖిల దేశముల మ ♦ హాత్ముడనగ
ఖ్యాతిని గడియించి ♦ యతిబోలె తపమున
నింద్రియ నిగ్రహ ♦ మొసగ వెలసి
రాజకీయములందు ♦ రాజితసన్మార్గ
వర్తనసత్యంబు ♦ వఱల జేసి
హింసావిహీనమై ♦ యేపార నీశాంతి
సంగరపథము లె ♦ ఱుంగ జేసి

తే॥గీ॥ శత్రులను బ్రేమమచ్చున ♦ మిత్రులనుగ
జేసి, జగమున నొకవింత ♦ చెలువు గూర్చి
యొక్క తరమెల్ల నేతయై ♦ యున్నవాని
మఱువగలదెట్లు గాంధిని ♦ భరత భూమి

ఉ॥ అన్యుల పాలనంబునకు ♦ నొదలవంపములంచు బల్కు సా
మాన్యుల వీరవర్యులుగ ♦ మార్చెను. బ్రిచిబ్రిటీచిపద్ధతిన్
మాన్యతబోనడంచెను ♦ గ్రామంబుగ నింద్రియలోలురన్నరన్
ధన్యుల జేసె జీవనవి ♦ ధానము దిద్ది ప్రయత్నమేర్పడన్

—♦ కలకత్తా నవఖాలీ యుదంతములు ♦—

ఉ॥ జాతిని జాతికార్యమున ♦ జావగ నేసి విశుద్ధజీవన
ప్రీతిని వీడి రాక్షసుల ♦ పేర్మి నధోగతి వంగ దేశమున్
నీతిని బాసియున్నతఱి ♦ నేర్పున జీవములొడ్డి వారి నే
రీతిని గాచిబోధి విప ♦ రీతము మాన్పెరిజత్రిచాపెదున్ ॥ 60

ఉ॥ ఆమధురస్వరంబు తగు ♦ నాశుభవామన దేహముంగటా।
నీనుము లేని హంతకుడు ♦ నెమ్మి రివాల్వరు బారిగూర్పగా।
నామహనీయుడు నాత్మయును ♦ నంచితవర్తన దీపమట్టిలన్।
క్షేమముగూర్చి హైందవుల ♦ చీకటిరాత్రులదారిజూపుతన్॥

వ॥ అనంతరం బాంగ్లేయ యుద్ధకాలమంత్రి విన్నటన్ చర్చిల్ పత్రికా విలేఖరులతో నిట్లు ప్రసంగించెను.

ఉ॥ దేహముసంధ్యపక్వతను ♦ దీరగువస్త్రముసైనదాల్పకే।
యూహాలనాడొ, నాముదికి ♦ నుత్త దిగంబర రూపధారియై।
ద్రోహము నెవిజాల్మ్మకుగ ♦ దోచునునాకిటుగాంధి, వానిసం।
దేహము లేక కాల్చిరన ♦ దెప్పననొచ్చి మనంబుసోలెదుఁ॥

వ॥ యుద్ధకాల హిందూదేశ రాజ్యాంగమంత్రిగ యల్, యస్. ఎమెరీయిట్లు వగచెను

ఉ॥ నల్లవిధానము కోటకటి ♦ నల్లనిహేటునుదాల్చి సీమలో।
మెల్లగ తాను చేర్చుకొను ♦ మిష్టరుగాంధి యిదేమియిట్టులన్।
గొల్లయుదారు సాధనము ♦ కోరక తాపసురీతిగోట్లవా।
న్నల్లముతెల్లవాటగొను ♦ నోటిమి జాటిమతంబులన్నిటన్॥

చ॥ శమముదమంబు జీవనపు ♦ సాధనధర్మములై వెలుంగ, నం।
యమియయి రాజతంత్రమునొ ♦ యారముగాగనుజక్రసంపదన్।
యమనియమాలతోనడపి ♦ యంచితలీల స్వరాజ్యనిర్ణయం।
బమరిచెశాంతివిప్లవము ♦ నాంగ్లులుదిగ్భ్రమమెచ్చిచూడగన్॥

గీ॥ మతముకులము తనకు ♦ మాన్యత లేకున్న।
జనులుతన్నుజేర ♦ జాలరనుచు।
హింసలేనిసత్య ♦ హితముగు మార్గంబు
నఖిలజనుల కందు ♦ నటులగూర్చె॥

చ॥ సుగుణముచేతనే సకల ♦ శూరులజేరిచె శాంతసంయుతిన్।
సుగుణముచేవిపక్షులను ♦ జోద్యముమాహితులన్ బొనర్చెడిన్।

సుగుణసుధారసంపుజ ♦ పోలిచెలిప్లవచిత్త వృత్తులన్ ।
సుగుణమెమోహనాస్త్రముగ ♦ జూసుగ గాంధి మహాత్ము డుట్టిదో

తే॥ గీ॥ దేశచారిత్రి గాంధికే ♦ తీఱునొక్కి।
స్థానమిచి సదా నా ♦ దలచుదాలు।
మైనసీతటిదేశజుల్ ♦ హైందవులకు।
సానుభూతిని జూపగా ♦ నౌను నేడు।

వ॥ ఇంగ్లీషు కవిశేఖరుండైన 'బర్నార్డుషా' యిట్లు వలపోసె

తే॥ గీ॥ మానవులనీతి యోజించి ♦ మాన్యుడైన।
గాంధికేస్థానమొసగెడు ♦ ఘనుడుగాన।
ఘనుడు, నరుడను బల్కంగ ♦ లగాదతండు।
సృష్టియన్నిటను తత్సృష్టి ♦ చిత్రమగును॥

తే॥ గీ॥ ప్రేమప్రేమయటంచును ♦ బ్రియముగ బాఱ।
జంతువఱకును బోధించె ♦ సత్యబుద్ధి।
మంచిహెచ్చిన జేసాన ♦ టంచునిదియె।
సాక్ష్యమౌనని బెర్నార్డు ♦ షాకలంగి॥

వ॥ అమెరికా సంయుక్తరాష్ట్రాధ్యక్షుడు "టూ్రమన్" యిట్లు వాపోయెను.

ఉ॥ భారతదేశ మొక్కటిని ♦ బాధ్యతనాయకుడౌచు దీర్పగా
నే చునున్న నేమగును ♦ నేర్పరిదేశము లెన్నియేనియున్ ।
సాంపునాయకత్వమున ♦ సాగగలాడు మహాత్మగాంధి యా।
వీగని జ్ఞానవాక్యములు ♦ విస్మృతిగాంచదు లోకమెన్నడేన్॥

ఉ॥ అట్టిదివ్యసూక్తులను ♦ నాదరమొందుచు రాజ్యనేతలై।
నట్టిమహానుభావులు ను ♦ హాశయ శోభితనీతికోవిదుల్।
గట్టిగ మానసాబ్జముల ♦ కాలిలిఖింతురు సువర్ణపంక్తులన్।
కట్ట! యతండు లేడిపుడు ♦ కాంచస్వతంత్రపుభానుశోభలన్॥

ఉ॥ భా[illegible] ♦ భావియుగంబుల [illegible]గా।
నే[illegible] ♦ నిర్మలసత్యవు ధర్మ[illegible]।
[illegible] ♦ విశ్రుతకీర్తి మహాత్మశిష్యులే।
[illegible] సదాయుతని ♦ య[illegible]తసత్య[illegible] నువర్తనా॥

ఉ॥ మానవజాతికి[illegible] ♦ మార్గము[illegible] జ్ఞా[illegible]తులం।
దీ[illegible]వ్య[illegible]రుడై ♦ [illegible]సమయంబునొందగా।
బూ[illegible]భ్రాతృభావమును ♦ బూ[illegible]సు శాంతియు వ్యాప్తి జెందగా
బు[illegible]మహాత్మనిశ్చితము ♦ పూర్తిగ బా[illegible]లించుగాపుతా॥

ఉ॥ ఈ[illegible]సిచావుచే [illegible]గము ♦ దీ[illegible]తి బాసె మరొక్క యోగినిన్
[illegible]సిట ♦ జేసను భావము[illegible]నాసియూ।
జా[illegible]బని ♦ జాగౌతరంబగు స్నేహపాశముల్।
చే[illegible]లుప ♦ జేయుతనాత్మసునిశ్చయంబుల్।

చ॥ మృతిసమయంబునందు నను ♦ మేలగునేమది భేదమెన్నగా।
ధృతి చెడిజ్ఞా[illegible]శూన్య పశు ♦ తీక్ష్ణతరాగ్రహావహ్నికీలలా।
బ[illegible]తుడై[illegible]యెగా సకల ♦ భారతసంఘపుటూతకట్టయై।
నుతిగనుగొన్నగా ధి[illegible]ము ♦ నూత్నవిచారముగ్రమ్మెనామదిన్॥

చ॥ సి[illegible]ముగనామనంబుకడు ♦ నిస్తులదుఃఖపరీతమయ్యెతా।
బ్రిజలమనోభిరాముడగు ♦ ప్రాజ్ఞుడు హైందవులందు లేడికా
వృజినపు భారత[illegible]త్యముసు ♦ వీ[illegible]స్వరాజ్యపథానుగాము లై।
న[illegible]లకీపరిస్థితిన ♦ నాధత వాటిలెనంచు గుందెదా॥

వ॥ కాశీవిశ్వవిద్యాలయ కులపతి రాధాకృష్ణుండిటుల జింత వెలి
బుచె,

ఉ॥ మాటలకందరాని విష ♦ మంబగు దుస్థితి స్థబ్ధతా గనా।
నోటను మాటరాదిక వి ♦ నూతనపుణ్యపునీతమూర్తి పా।
పాటవిపీతిహోత్రిమృదు ♦ భాషితిరస్కృత దేశదాస్య ఝుం[illegible]
ఝూట[illegible]రుద్విభ్రాతివిల ♦ సన్మతి గాంధియునస్తమించెనే।

తే॥ గీ॥ సత్యయుగ తాపసోత్తమ ♦ జాతినేడు।
మాయమాయెను నీ వైశ్య ♦ మానితోడ।
దేహమును హత్యగావింప ♦ దివిరినాము।
సత్యప్రేమల జంపగా ♦ జాలమునికి॥

ఉ॥ ఇంకెపుడీజగాన గను ♦ నీసుగుణాఢ్యులు శాంతిదాంతులన్।
జంకక విశ్వమున్ సిరి ♦ జల్లగ జల్లెడు కాలమేర్పడన్।
శంకయికేల తృష్ణగను ♦ శాసితరాక్షస పంకమగ్నమై।
సంకటయుక్తమౌ పుడమి ♦ సాకగ గాంధి పథంబె దిక్కగున్॥

వ॥ కార్మికపక్షు హిందూరాజ్యాంగమంత్రి "పెతిక్ లారెన్స్" రీతి వలపోసె

ఉ॥ గుండెలువ్రీలు చిట్టిపగు ♦ కూరితరాద్భుత వార్త విన్నయో।
రంధు మహాత్మ్యదానితను ♦ బ్రాణపుటుత్క్రమణంపు వేళనా।
తండ్రిదికో రజీవముల ♦ ధారయొనర్చెనో యట్టి ప్రేమయే।
పండిఫలంబొసంగు నన ♦ పావన దేహమె దోహదంబుగా॥

తే॥ గీ॥ భువిజరిత్రను నన్నమా ♦ నవుడెవండు।
జనులనందఱ దనదివ్య ♦ సద్గుణముల।
పూతచారిత్ర సత్కథా ♦ వ్రాతములను।
సోలజేసెను నీలీల ♦ చోద్యమంద॥

వ॥ భారతయూనియన్ ప్రధానమంత్రి జవాహర్లాలు నెహ్రూ దుఃఖసంతప్తహృదయుండై రేడియోలోనీరీతి జింతావిహ్వలుండై హృదయదారుణంబుగా విలపించె-

తే॥ గీ॥ కారుచీకటి గ్రమ్మెను ♦ జ్ఞానదీప।
మారిపోయెను పదములు ♦ దేరిరావు।
హితులు రారండు సన్మిత్ర ♦ తతులురండు।
జాతితండ్రియౌ మనబాపు ♦ జగతిబాసె॥

ఉ॥ అక్కట తప్పుబల్కితి నె ♦ యామహనీయునికున్న చావు;హా!
నిక్కము యాస్వరూపమిక ♦ నిచ్చలు జ్ఞానమరీచినంతతుల్ !
దిక్కులబిక్కటిల్ల మన ♦ దిక్కయి సత్పథసూచకంబుగా !
మక్కువజూపకుండుటలు♦మాన్పడె, నామదిదుర్భరంబిక॥

తే॥ గీ॥ భక్తినంయుక్తి బ్రార్థన ♦ బాపుకొఱకు !
నాత్మశాంతికి గావించు ♦ నట్టి మనము !
సత్యపథవర్తియమ్మూర్తి ♦ చక్కదేని !
కిచ్చె శ్రాద్ధంబు దానిగా ♦ వించుటొప్పు ॥

ఉ॥ జ్యోతియెయారిపోయెనని ♦ సోలుచు బల్కితినద్దితప్పు; వి !
ఖ్యాతిసనాతనంబులగు ♦ కల్మషహీనపు సత్యసూత్రముల్ !
జ్యోతులురీతి, వేయుఘన ♦ సుందరవర్షము లేగినన్మహా !
నేతమహాత్మగాంధి కృతి ♦ నిర్మలవాక్కులతోడ వెల్గవే॥

ఆ॥ వె॥ పిచ్చివాడొకండు ♦ ప్రేల్చెరివాల్వరు !
దానధర్మసూత్రి ♦ తగువువిరిగె !
పిచ్చివాడెవాడు ♦ ప్రీతినవ్విషగర్భ !
ఫలముమ్రింగ విషము ♦ తలకునెక్క ॥

ఉ॥ కొట్టెనుబాపునంచు నడు ♦ గోపపరీతమనంబుతోడ, నీ !
చెట్టను బంధుమిత్రులను ♦ జేద్పడహింసను జేయబోకుడీ !
కట్టిసిజాతివైర విష ♦ కల్మషకుంజఫలంబదాటచే !
గొట్టుడి జాతివైరవిష ♦ కుంజము బ్రేమలవిత్రధారలన్ ॥

వ॥ మాజీకాంగ్రెసధ్యక్షులురాలు, భారతకావనీ కోకిలమిట్లు దుఃఖోద్రిక్తకుహూకారంబుల రేడియోయందు వినిపించె-

తే॥ గీ॥ హిందుతురకల మైత్రికై ♦ ముందుగాంధి !
యశనవిరహిత దీక్షను ♦ నడరె; తుదకు !
గూడ తత్ఫలసిద్ధికే ♦ కోరిమడిసె !
నపుడు దేశంబునహింయించె ♦ నిపుడు లేదు॥

ఉ॥ కూడిక లేదొకింత, పెఱ ♦ కోరికపై సహియింపు లేదు, సై |
దోషుల ప్రేమ లేదు, మది ♦ ద్రోహపుటూహ లెవిండె, నందఱిన్ |
వీడెను నమ్మకం, బెడల ♦ ద్వేషము లేకయుబండె; నయ్యయో! ||
నేడిట నేమ తానగన ♦ నేరని దుర్గుణముల్ గనంబడున్ ||

శా॥ అకట, యిదేమి పాపము, మహా ♦ మహిమాన్విత హిందుధర్మముల్ |
ప్రకటితరీతి నీక్షణము ♦ పావనజీవితమందు దక్షతన్ |
సకలప్రపంచమానవులు ♦ సాక్షిగ నాచరణంబు జేయు, నా |
యక మణి హిందుసోదరుని ♦ హస్తములంబడి ప్రమందనాయె నే ||

ఉ॥ కాయమునందు, జీవితప్ర ♦ కారమునందున, నొక్క ప్రాణమే |
మాయను లీలనుంటిమియ ♦ హా! యిక మాదగు కండకండమా |
ప్రాయువసంతకోకిలము ♦ వాసెను మమ్ముల, వట్టికట్టెలే |
యాయెను శేషమీతఱిప ♦ హా! క్రియలేని పదంబులైతిమీ ||

ఉ॥ ఏమిది యింతనిస్పృహ, యి ♦ కీగతి జీవితమంత వేస్తికె |
మేముపయోగపర్చిరి మ ♦ మేయము త్యాగమహాస్రవంతిలో |
గామితతోయజాతముల ♦ ఖండములంచుదలంచినామొ యా |
ప్రేమ నహింసనింక మన ♦ వీరునితోడనె యుంపువారమే ||

ఉ॥ పోయె శిరోజముల్ చెదరి ♦ పోవగ, గుండెలబాదుకొంచు వా |
పోయెరి కాలమింక; నదు ♦ ముల్బిగియింపుచు, ముక్తకంఠతన్ |
'జే'యని ఖండఖండముల ♦ శ్రీయుతగాంధివిపన్నలోకముల్ |
బాయక ప్రోవజూపిన సు ♦ మార్గమునం జనరండు లెండికన్ ||

ఉ॥ సత్యమె బాపుటూరిపుల ♦ జల్లని ప్రేమనహింసనమించుటే |
నిత్యముగాచుడాలు, ధర ♦ నీస్థలి నయ్యెడగ క్షపాతసాం |
గత్య విహీనతత్త్వమం, యు ♦ ఖండబలంబున ద్రిప్పుకత్తిగా |
స్తుత్యము నాత్మసూత్రముల ♦ జూపుచు జాటగ రండు రండికన్ ||

తే॥ గీ॥ సత్యశోధనిబంటులై ♦ సకలగతుల |
వాదనాదలజాటంగ ♦ నేడు దీక్ష

గోనగరందు, మన బాపు ♦ కదనరీతి ।
విజయమగుదాక పట్టును ♦ విడువజనదు ॥

తే॥ గీ॥ చావనగనేమి, మాతండ్రి ♦ చావలేదె ?।
కర్మముడిగెడితటి జావు ♦ జగతి లేదు ।
కనుక దేనిత్యజీవిత ♦ మనెనతండు ।
మెట్టుపై మెట్టు లాత్మకి ♦ మ్మెయి నెనంగె ॥

ఉ॥ రాజులలోన నీగుణవి ♦ రాజితు దేహము పంచభూతముల్ ।
పూజలతోడనందుకొ న ♦ భూరమణుల్ గనీడె, శాంతివి ।
భ్రాజిత రాజ్యదీప పరి ♦ రాజక, నీసుగుణాఢ్యనేత, క ।
వ్యాదనతీక్ష్ణ శాంతసమ ♦ గర్జితి హైందవరాజ్యలక్ష్మికే ।

తే॥ గీ॥ బాపునకునెందు శాంతియే ♦ వలయుగాక !।
శాంతివర్ధిక నీకేటి ♦ శాంతియగును ।
నిందు దీక్షితరతరము ♦ లందునిలువ ।
జలము తేజంబునోయస్సు ♦ జాలనొసగు ॥

వ॥ భారతరాజ్యాంగ యుపప్రధాన సచివోత్తముండు సర్దారు పటేలిట్లు చింతావిలోలత్వంబున రేడియోయందు వచించె.

ఉ॥ ఇప్పుడె కామహాత్మ్మ కడు ♦ నింపగు వాక్యసుధారసంబుమా ।
చొప్పును నిర్వచింపవిని ♦ చొక్కుచు గేహముజేరినాడమా ।
యప్పయిదైవముంగొలువనాత్రముతో జనె;నిట్టి పేల్చిమా
యొప్పులకుప్ప జంపెనట ♦ యోర్వక యెట్టికిరాతుడో కదా ।

తే॥ గీ॥ ప్రేమశాంతియు బాపుజీ ♦ ప్రియవదనము ।
జూపుచున్నవహా ! రాము ♦ జూచినట్లు ॥
తప్పు క్షమియించితివి బాపు ♦ ధర్మమూర్తి ।
నిన్ను మాకీయగలడె యా ♦ నీచుడిపుడు ॥

తే॥ గీ॥ నీవు జీవించునప్పుడు ♦ నెఱపలేని ।
హిందుముస్లిము సఖ్యంబు ♦ హీనవృత్తి ।

నిట్టి జ్వాలలికలైడ • నెదలుగలయ ।
నేకమై నీకు సంప్రీతి • నిచ్చుగాక ॥

తే॥ గీ॥ అటుల రేడియో వినిపించు • నార్తివచన ।
సముదయంబుల నాలించి • సకలజనులు ।
సాధుహత్యావిశేషాల • నరసిదెలియ ।
నుదయపత్రికలో నిట్లు • చదివిరంత ॥

—• హత్యావర్ణన •—


ఉ॥ ఇంచుకమించెగాలమిది • యేమి విచిత్రమటంచు మెల్లగా ।
వంచిశిరంబు దేహమును • బాదములంటెకులీలదోపగా ।
వంచి, తటాలునంగరము • నెత్తి రివాల్వరు పేల్చసాగెగా ।
మ్మించుతటుక్కుమన్నటుల • మేదినిఁ వ్రాలెమహాత్ముడామెడన్ ॥

ఉ॥ ఇన్నిదినంబులెవ్వరికి • నించుకహింస యొనర్పకుంటయే ।
యెన్న మహోన్నతంబగుచు • నేర్పుకుజీవితధర్మమెంచునే ।
గ్రన్నన బల్కుచున్న, నను • గాసిలగొల్పె నొ 'గాడ్సె' నమ్మినం
దున్నతదంశమేయు నెడు • నూహను 'గాంధి' యటంచిలన్ బడెన్ ॥


ఉ॥ చెప్పులుజారె బాదముల • జెన్నుదొలంగెను మోమునందు వే
యుప్పతిలెన్ బ్రశాంతియుత • ముజ్జ్వలతేజము కాంతిదెల్పగా ।
నొప్పెడి కంటియద్దములు • నోర్వక వీడెను నేత్రయుగ్మమున్ ।
గుప్పగగూలె నామహితు • కోమలదేహము రక్తలిప్తమై ॥

ఉ॥ నిండెను, హస్తముల్ ప్రజల • నిస్తులప్రేమ నమస్కరించున
ట్లుండిన వట్టులేపడెన • ఘోయను దుఃఖసముద్రఘోషమే ।
చండతరంబగాచు నలు • చక్కటులం ప్రభవించెలోకమం ।
దుండినదట్టులే విలయ • మొందెదులీలల దోచెనయ్యెడన్ ॥

తే॥ గీ॥ ఆవమనుగాంధులంతట • సమ్మహాత్మ ।
దేహమాతురతందగ • దేర్ప యత్న ।



పరమ సందర్శనము.

శా॥ జ్వాలల్ప్రోంగి మహాత్ము దేహమనుహ॰వ్యంబున్ దగన్వేల్వ, స
ప్తార్చులుం దగ్గినిసేకత న్బ్రభయగా ॰దివ్యుల్ కరుల్ హవ్య సే।
వాలోలత్వమునం జెలంగగను న॰వ్వారిం దగన్ దృప్తిం, దా।
లీలం జేయగ రుద్ర హవ్యకబళా ॰ లే నారవల్పొల్పెసన్ ॥

మొనరగావింప వ్యథయాయె ♦ నూర్పు హెచ్చె ।
నందఱు మహాత్ముబిర్లా గృ♦ హంబు జేర్చె ॥

ఉ॥ ఆగృహమందె మొన్నతడు ♦ హైందవముస్లిముమైత్రికోసమై ।
త్యాగముతోడ ప్రాణముల ♦ దాగడు ప్రీతినొసంగబూనె;నా ।
నేగముతోడనాయొక నె♦ వేముగ మి తులకూర్మిపేర్మిను ।
ద్యోగవిధానము న్నెఱపె ♦ నూఱడిలంగనుఢిల్లిముస్లిముల్ ॥

తే॥ గీ॥ అదియె పర్యంకమందున ♦ నామహాత్ము ।
డటులె ప్రాయోపవేశంబు ♦ సందుగూడ ।
నధివసించెనుగా యిప్డు ♦ హత్యయైన ।
నటులె స్థిరమయి యాచోటె ♦ యమరెనౌర ॥

ఉ॥ ఎన్నియుగంబు లేగునొకొ ♦ యిట్టిమహాత్ముడు లోకదోషముల్ ।
తిన్నగ జేయగామరల ♦ దేహముదాల్చుట, లట్టులౌటచే ।
జెన్నలరారు నీసుగుణ♦ శేఖరు దేహము తైలలేపన ।
గ్రన్నన జేసి ముందరి యు♦గంబులవారి దరింపజేయరే ॥

చ॥ అనియెను మాంటుబేటను మ♦హామహుడాదరభావమొప్పగా ।
వినిరి జవాహరుండు కడు♦విశ్రుతవల్లభభాయి యార్తితో ।
మనవిని దేవదాసితుల ♦ మన్నన జేసె 'మహాత్మ దేహమా ।
యనలునికాహుతిన్ సలుప♦నాజ్ఞను జేసెనుము న్నయుంచటన్ ॥

ఉ॥ ఆవిధి జేయుటొప్పనుమ♦హాత్ముడు పొందెనమర్త్యభావమున్ ।
బావనసత్యసంధతయు ♦ బాపవిహీన మహింసతత్త్వమిం ।
కీనసుధాస్థలిన్ వెలయు ♦ నెన్నియుగంబులో యంతకాల మం ।
దావిభుడుంటనిశ్చయము ♦ నయ్యెని దేహములౌనుగాంధికిన్ ॥

సీ॥ రక్తరాగములౌచు ♦ లావణ్యహీనమౌ
మలినోత్తరీయముల్ ♦ మాటువెట్టి ।
స్వచ్ఛమై యమలమై ♦ వన్నెమీఱెడు తెల్ల
ఖద్దరుబట్టల ♦ గట్టబెట్టి ।

శుభ్రప్రకాశమౌ ♦ శుద్ధవర్ణాంకంబు
నందు సుప్రనిలీల ♦ నొందనునిచి ।
పావనవాహినీ ♦ పగమర్షి పూజిత
యమునాజలములంతు ♦ నమరజల్లి ।

తే॥ గీ॥ దివ్యసుమములమధ్యను ♦ తేజమొసగ ।
గల్పవృక్షంబులందెల్ల ♦ ఘనతవెలయు ।
విమలమందారతరువునా ♦ వెలయునటుల ।
నలమహాత్మునితనువును ♦ నందునునిచి ॥

చ॥ శిరముదరిన్ బ్రసన్నమతు ♦ శ్రేష్ఠమనీమల మిక్కుమిక్కునన్
బరమప్రశాంతగోఘృతపు ♦ బావనదీపము సందమర్పగా ।
బరగెనునద్ది హింసమయ ♦ పశ్చిమ నవ్యమహాప్రతాప దు ।
ర్భరతరనాగరక్షితిని ♦ రాజిలు బాపు ప్రబోధమోయనన్ ॥

చ॥ తిరముగ బాపుజీ విమల ♦ దేహము ప్రక్కనుధూపధూమముల్
శరముమరుద్విభూతిజన ♦ గా ఘనమార్గము దిక్కుపోల్చెదున్ ।
పరము పునీతహృత్కమల ♦ వాసి ఘనేప్సిత పత్పదంబులా ।
దరమున లోకనాథుపద ♦ తామరసంబుల జేరుటోయనన్ ॥

చ॥ కనులకు గానరాక కడు ♦ గమ్మని వైన సువాసనల్ సదా ।
జనులకొసంగు ద్రవ్యములు ♦ చాలగజల్లిరి వారలయ్యెడన్ ।
ఘనుడగు బాపుదేహమిక ♦ గానకయున్నను వారిస్ఫూర్తముల్ ।
మనియెడు నీజగాననొక ♦ మానితశోభయొసంగియున్నటుల్ ॥

క॥ రామా, రఘుపతి రాజా ।
రామా! కావుము పతితుల ♦ రాఘవరామా ।
నామంబె ప్రకును మేఘ
శ్యామా ! నీయదె మదిదగు ♦ జానకిరామా ॥

క॥ వైష్ణవుడనగను నెవ్వరు ।
విష్ణుని మనమున దలచెడి ♦ విజ్ఞుడెసుమ్మా ।

జిష్ణుగానఁ దశ్వతుర్ల ।
తృష్ణనడంచుచును వెల్గు ధీరుడెసుమ్మా ॥

తే॥ గీ॥ బాపుజీభక్తిసంయుక్తి ♦ భావమందు ।
నెల్లవేళల బలియించు ♦ హృద్యగేయ ।
పదములివియని దుఃఖంబు ♦ లెడలనుబుక ।
బాడి రావయుమనుగాంధి ♦ గూడియపుడు॥

ఉ॥ సిక్కుల నాయకుండపుడు ♦ శ్రీ గురుపంతు ప్రబంధసూక్తులన్
మిక్కిలి ప్రేమతో నపుడ ♦ మేయముగా వినుబాపు వానిలో ।
మక్కువనాత్మఁపొంగుననిఁ ♦ మానవదుఃఖభరాస్రగుంగియున్
గ్రక్కునరుద్ధకంఠుడయి ♦ గౌరవయుక్తి బలించెనా రీతితోన్॥

ఉ॥ పావనజీవుఁడై వెలయు ♦ బాపునిరంతరశాంతప్రేమచేఁ
పావనమర్థముల్ జనులు ♦ కల్మషదుర్దమపంకమగ్నులై ।
లేవనశక్తులైనతఱి ♦ లెండు మహాత్ముని ఆత్మశాంతికై ।
మీ వగజూప రెండగుని ♦ మేషము లే నిలుడయ్య మానులై॥

తే॥ గీ॥ అనుచు నాయకశ్రేష్ఠులా ♦ యామినిదగ ।
నష్టఘటికల తదుపరి ♦ నఖిల భరత ।
ఖండవాసులు మానంబు ♦ రెండు నిమిష ।
ములను బూనంగనాజ్ఞను ♦ బూనిసేయు ॥

ఉ॥ మానపుటంతమందు, నను ♦ మానవహీనత, నమ్మహాత్ము న ।
న్మానితజీవితార్థముల ♦ మానుమతత్త్వరహస్యబోధలున్ ।
జ్ఞానలతాంతవాసనలు ♦ గల్గు సనాతన సత్యసంపదల్ ।
దేని వెలుంగొ యావిమల ♦ దివ్యసుగీతపఠించిరయ్యెడన్॥

తే॥ గీ॥ ఇంతలోనన నచ్చేయు ♦ యేగుటయును ।
పూజ్య మాహాత్మ్య దేహంబ ♦ పూర్వరీతి ।
సర్వప్రేక్షకలోచన ♦ పర్వముగను ।
నొనర దుదిసారిగావింప ♦ మనముగదుర ॥

సీ॥ యమునా మహానదీ • యమలినజలముల
మనసార గడసారి • తనువు కడిగి।
ధవళతమంబులౌ • తరుణాచ్ఛసుమముల।
బొందగుపర్యంక • మందమర్చి।
స్వచ్ఛతమంబైన • సచ్ఛరిత్రుండటంచు
నమలిన వసనాల • నమరఁగట్టి।
యతివేళలంబాచు • నమరువాక్కులతండ్రి।
నలరులపాన్పున • నడరనునిచి।

తే॥ గీ॥ పితృకులద్రోహచింతల • పెంపుడుఁగ।
దేశభక్తి తలంపులే • తేజరిల్ల।
తనరుభారతభాగ్య వి • ధాత మొగము।
ప్రేమదర్శనపాత్రమై • వెలసెనపుడు॥

ఉ॥ తోడ నెయమ్మహాత్ముగను • తొందరబారుజనప్రవంతి దా।
నేడజనించెనో పురపు • నింపగువీధులసంది రథ్యలన్।
గూడనుబిక్కటిల్లి కడు • గూర్చిన నూగనఢిల్లి నల్లెడన్।
నీడయొకింత లేనటుల • నిండిచెలంగె క్షణక్షణంబునన్॥

ఉ॥ రాతిరిబాపుజ్ఞానమయ • రాజ్యములోసకలంక శేముషీ।
ఖ్యాతమరీచిదీధితులు • గల్గగనేగెనటంచు, భాస్కరుం।
డాతనియాతురంబయిన • యంచితమూర్తి నిగాంచునాత్రపున్
భీతినిదాంగిచూచెనన • బేర్మిసితోచెను దూర్పుదిక్కునన్॥

శా॥ బిర్లాసౌధముఖాంగణంబున, నహా • ప్రేమాఘుసద్వీచులన్।
దార్లంజేసి, ప్రపంచజీవిత మహా • దుస్తంత్రినాశన్ వెసన్।
స్వర్లోకాపులవాహినీ ప్రవిలస • త్సారాంబులన్ దేలగా।
దర్లంజేసినపుణ్యభాగుగనగా • దాడాసెనుత్కంఠమై॥

చ॥ ఒకనిని వీపుదన్ని మఱి • యొక్కఁడు; వానికి వెన్కనట్టులే।
యకలుషవృత్తి నిల్చికని రాతతదర్శనభాగ్యలోభులై

నిశ్చలమనస్కులై జనులు ♦ నిగ్రులు తత్పథవర్తనక్రియా |
ప్రకటితహిందుసారగుణ ♦ రాజితు గాంధిమహాత్మునయ్యెడన్ ॥

శా॥ స్వచ్ఛంబై ధవళంబునై, వెలుగునా ♦ వస్త్రంబు శోభింపగా |
స్వచ్ఛంబైనమహాత్ము సచ్చరితస ♦ వ్యక్తిన్ విలసిల్లెడిన్ |
సచ్ఛీలుండగు బాపుజీశతవిరా ♦ జచ్ఛత్రచిహ్నంబులా |
తుచ్ఛుండీగతి భావిదేశచరితం ♦ దోపంగనా న్నాలెడిన్ ॥

ఉ॥ శాంతినివాసమై విమల ♦ శాశ్వతభక్తి నటించురంగమై |
దాంతిశమాదిసద్గుణ వి ♦ తాన విలాస విరాజమానమై |
యెంతయునొప్పు నెమ్మొగము ♦ దించుక క్రిందనుగ దసీములో |
గాంతి వెలింగె శుద్ధమగు ♦ ఖద్దరుమాల సమస్తపూజ్యమౌ ॥

ఉ॥ జీవితమంత మీకృపను ♦ జల్లగు రీతి జరించి మన్ననన్ |
సేవలొనర్చి, మీదగు వి ♦ శేషమహోన్నత భావనార్థమై |
మీవలె భారతీజయము ♦ మీకములంకున ముందు నిల్చి, యా |
చావునగూడ వీడనను ♦ చాయ వెలింగెను మాలతో మ్ముఖ్యమై ॥

ఉ॥ అంత విమానయానమున ♦ నాయుతి రాజ్యసుపాలనక్రియా |
శాంతమనస్కుడున్నత ప ♦ రాక్రమసంయుత సైన్యచండుడున్ |
త్యంతయశోవిశాలుడు, ని ♦ శాంతమహాత్మ వియోగదుఃఖమున్ |
శాంతముమానసాంబుజము ♦ దాపిడి పెట్టగ వచ్చె నంతునన్ 145

ఉ॥ కాలికి దాపుగా నమృత ♦ కారుణసింపగ దీక్షయొడనన్ |
నేలను జూచుచాయెడ, స ♦ నిర్ద్యపరాక్రమశాంతమూర్తి స |
చ్ఛీలుడు వల్లభాయి విల ♦ సిల్లగ జుట్టు గులాబి రేకులన్ |
జాలిమనంబుతో గని స ♦ నున్నతభారతనేత గాంధినిన్ ॥

ఉ॥ లోకమునించు వాగమృత ♦ లోల ప్రకాశతరంగ మాలికా |
నీకము జన్మతావయిన ♦ నీలసునేత్రములిర్వ్యా, మెట్టుల |
స్తోకమహాలమృత్యుకర ♦ శూల నిశాతవిదారణాగమున్ |
వ్యాకులమొందజేసెనని ♦ హ్రీతె నపారవిచారమగ్న

శా॥ ఈనాఁ డయ్యెడి యుద్ధవాహనమునం దీ బాపు దేహంబెడ |
పోలెన్దివ్య ప్రభాన మీగవనం బుల్పూచడ నర్థిక్కులన్ |
గ్రాలం జేసెడి శుద్ధబుద్ధులన వేఁగన్ దివ్య, మీరందరున్ |
గాలాతీతముగాఁ మున్న చనగాఁ గార్యోచితంబీమెసన్ ॥

తే॥ గీ॥ అనుచు బల్కుచు నదియుంప నందె బాపు |
వ్యాపిలాఁబును, నావ యుం జేరె ముతర |
హితులతోఁ దుత శ్రీ గాంధి నతి విషాద |
భావములఁ జేర్చిరా యుద్ధ వాహనమున |

ఉ॥ ముందుగ వల్లభా, దన పూజ్య పాదసరోజవీథిలో |
గ్రందుగ గూర్చుచుండె, ఘన పుత్రకుఁడును మాన్యుఁడు రామదాసునున్ |
డెందము దుఃఖభారమునఁ జిప్పిలి మందగనుండె; నెన్నఁగా |
నం దెవసించెనిక్కులము హాబలుఁడా బలదేవసింగునున్ ॥ 150

ఉ॥ లోకములోని కష్టములఁ రూపిననింపగ జేసి, శాంత వా |
నీకము మిత్రబృందముగ నేర్పునమార్పుచు ప్రేమ నెల్లరున్ |
జేకొన జేసి, సర్వజన చిత్తవిహార మొనర్చి, బాపిక న్ |
నాకము జేరబోయెన టం నాగను శంఖము మ్రోసెన త్రిశిన్ ॥

సీ॥ శాంతైకసంగర స్థాపనాచార్యుఁడీ,
వీరుండు మాసేన జేరవలయు |
ఆదర్శ గగనాభి యానసమర్థుండు,
వైమానికులతోడ బరగవలయు |
దుష్టతంత్రపువాక ద్రుంచెడి టార్పెడో,
శ్రీగాంధి నావిక శ్రేణివాడు |
సత్యమత వ్యాప్తి సాధకుండీ సాధు
డన్నిమతంబుల నున్నవాడ |

తే॥ గీ॥ టంచు సైనికు లాకాశయానపథులు |
నావికులు రాజ్యతంత్రజ్ఞ నాయకులును |

సర్వమత నైష్ఠికాత్ములై ♦ చనెడివారు ।
మేము మేమని లాగిరా ♦ మేటిరథము ॥

చ॥ రథమునముందుభాగమున♦దంగుదొలంగుచు రామదాసు,పృ-
థ్వధిగమునైకమానసుఁ,డు♦దారుడు జవ్హారువామపార్శ్వగా
త్యధికబలశ్రీధాము సర♦దారట జహ్వాగు వెన్కనిల్చెనన్।
ప్రథితపరాక్రముండు కుడి♦పార్శ్వమునన్ బలదేవుడున్నడన్॥

తే॥ గీ॥ పెక్కు రాయబారులొకట ♦ నెక్కువముగ ।
గౌరవంపుబై పు మదుల ♦ గలవరింప ।
భూరి సుమమాలలెలమిని ♦ బూజ్యదేహు ।
మునకు భక్తిసమర్పించి ♦ చనినపిదప ॥

చ॥ జయజయగాంధికిన్ బరమ♦సాత్త్విక సద్గుణచక్రవర్తికిన్।
జయజయ మోహనాఖ్యునికి♦సత్యనిరంతర రమ్యమూర్తికిన్।
జయజయ నవ్యభారత ప్ర♦జాహృదయాబ్జనివాసవర్తికిన్।
జయజయభారతాభ్యుదయ ♦ సత్ఫలసాధకదివ్యశక్తికిన్ ॥

చ॥ జయజయశత్రుమోహనప్ర♦శాంతగుణోత్తమరత్నరాశికిన్।
జయజయ సర్వమానవవి♦శాలసుహృద్గుణజాలపూర్తికిన్।
జయజయ హిందుముస్లిమ ప్ర♦జాపరిపోషితభ్రాతృవృత్తికిన్।
జయజయ సాధితాఖిల వి♦శాలమతాంతరతత్త్వదృష్టికిన్ ॥ 155

చ॥ జయజయశాంతమూర్తిపరి♦శాసితహూణజనాళిభర్తకున్ ।
జయజయ సత్యవాక్యజిత♦సాయుధనాద్యకుతంత్రహర్తకున్ ।
జయజయ శోషమార్గపరి ♦ సాధితపంచమసత్త్వరాజికిన్ ।
జయజయ శాంత సంగరప్ర♦శంసిత దివ్యపథానుయాయికిన్ ।

తే॥ గీ॥ అనుచు జేజేలుగొట్టుచు ♦ నధికభక్తి ।
నఖిలనాయకవైమాని ♦ కాద్యనేక ।
వాహినీపము దయములు ♦ వాగివాగి ।
తూర్యకేతన ♦ వాద్యముల్ తూగిమ్రోయ ॥

ఉ॥ అల్లదెనల్లవస్త్రముల ♦ నయ్యెడమానవ దుఃఖమోచనన్ ।
తెల్లముసేయఁగా వెడలె ♦ ధీరుఁడు నీతఁడు ఘంటుబెట్టనుం।
దుల్లముడీలఁగా నెదుట ♦ నుండిరి పాంచలయాపి గొర్నరుల్।
మెల్లఁగ సాగిరా మొనను ♦ మిదురదుఃఖనిమగ్నచిత్తులై ॥


ఉ॥ అంతనురాయబారుల న ♦ మంచితదివ్యసుపుష్పమాలలో ।
కాంతయు నమ్మహాత్మముఖ ♦ మేర్పడదర్శనమీయకుంశిసన్।
సుంతదెమల్చిరా మొదను ♦ శూరు, జనావళిగాంచునట్టులన్।
కెంతను బంధుమిత్రులువి ♦ శేషవియోగమహాంతరాత్ములై ॥

తే॥ గీ॥ తెల్లమబ్బుల దోబూచు ♦ దేరుపూర్ణ ।
చంద్రబింబంబు నాబూల ♦ సాధుడొప్ప ।
కర్మమా మృత్యుజీవిత ♦ గతులతోడ
నాటలాడెను జీవాత్మ ♦ యందమునను ॥ 160

ఉ॥ ముందుగనాత్మబంధువులు ♦ మున్న మహాత్మునియాశ్రమంబునన్
డెందములా మహాత్మబురు ♦ డించెడిలీల వెలుంగుకొందరున్
మందగతిన్ జనంగగడు ♦ మానిత దుఃఖవినమ్రచిత్తులై ।
యుందరి ఘూర్ణసైనికులు ♦ నంతటి మార్గముదిద్దితీర్పగన్॥

ఉ॥ కొంతవిమానసైనికులు ♦ చెల్మిమహాత్మకు జేయటంచు జే।
జంతులు మల్లెమొల్లలు వి ♦ మానములందులనుండిప్రేమతో
నంతట జల్లుగాఁగురియ ♦ నాదరప్రేమపురస్సరంబుగా ।
నంతతరంగముల్ హృదయ ♦ వార్ధిగలంపగ మాటిమాటికిన్॥

సీ॥ అతడచో మొన మొన్న ♦ హైందవవ్యక్తిబాప,
నూరూర నవశాలి ♦ నోర్మిదిరిగె ।
అతడచోయిస్టాము ♦ మతమువారలగావ,
నుపవాసదీక్షల్లి ♦ నుపగమించె ।
ఆతడచో లాహోరు ♦ పతివలరక్షింప,
సరియైనమార్గంబు ♦ చక్కజూపె ।



హిందూ-ముస్లిమ్ సమ్మేళన యత్నోప సంహారము.



సీ॥ అతఁడటే మొదమొదన్న హైందవ వ్యథబాప, నూరూర నవకాళి నోర్మిదిరిగె
అతఁడటే యిస్లాము మతమువారలగావ, నుపవాసవిరాఘిల్లి నుపగమించె
అతఁడటే లాహోరు నతివలంక్షింప, సరియైనమార్గంబు జక్క-జూపె
అతఁడటే యీభారతావని జీల్పంగ నవివద్దు వద్దని యనియె మొదన్న
తే॥ గీ॥ ఎల్లకాలంబు నైక్యంబు నెదనునమ్మి సర్వకర్మముల్ దేశంబు చక్క-జేయు
జేసె రాజ్యాంగ సన్యాస జీవితంబు గడపి యైక్యంబునకు ప్రాణమొసల నిచ్చె.

అతడచే యీ భారతావని జేల్వంగ
నని తద్దు వద్దని యనిరె మొన్న ।

తే॥ గీ॥ ఎల్లకాలంబు సైక్యంబు నెదను నమ్మి ।
సర్వకర్మముల్ దేశంబు చక్క జేయ ।
జేసి రాజ్యంగ సన్న్యాస జీవితంబు ।
గడపి యైక్యంబునకు బ్రాణ మొడల నిచ్చె ।

సీ॥ ఈ వీరుడేకదా యెనలేని కష్టాల
స్వాతంత్ర్యలబ్ధికై చక్కనోర్చె ।
ఈ శూరుడేకదా యీ రాజ్యతంత్రావ
సత్యా బహింసయు జక్కనాటె ।
ఈ శూరుడేకదా యిల వైశ్యుడై పుట్టి
బ్రహ్మతేజముతోడ బరగెజగతి ।
ఈ ధన్యుడేకదా సాధారణజనంబు
వీరాధివీరుల తీరు జేసె ।

తే॥ గీ॥ బందిఖానాలవన్ని యే భవ్యసూక్తి ।
దివ్యమపవర్గధామంబు తీరునందె ।
కావు స్వాతంత్ర్య కళ్యాణ సాధ్విపాణి ।
గ్రహణనముముగ దోచెనీ ఘనుని మహిమ ॥

సీ॥ పరదేశవస్త్రాల బానిసత్వము బాప
చర్కానుదాల్పనే చతురవాది ।
కడు బీదసాదల గరుణమైరక్షింప
గ్రామవృత్తుల సంఘ రాజి నిలిపె ।
బల హీనజనులను బ్రబలాంగ్ల సామ్రాజ్య
మెదిరింప ననవాయు పథముజూపె ।
ప్రజల భయముపైన బ్రభవించు సైతాను
రాజ్యాంబడప జన బలము గూర్చె ।

తే॥ గీ॥ నార హైంధవసంఘు ని♦స్సార మడప ।
లవిలిన స్పృశ్యతా నివా♦రణము తెలుపు ।
వాడవాడల జల్లె న♦వ్వార్తగాగ ।
నితడె యనుచును జనులెల్ల♦ నుతిని జేయు ॥ 165

సీ॥ కలనైత నితరుల ♦గలత వెట్టనివాని
జంపగా గరమెత్తు ♦ చాపగలిగె ।
దనుబోలెదురి తంపు♦దారిబోయెడివారి
గొట్టనేరక సాధు♦ గొట్టనగునె ।
సత్యమార్గముపోగ ♦ సరియని చూపెట్టి
బోకున్న దనకడ్డు ♦ పోగలేదు ।
'కొలిజియం'బున బ్రాణి ♦ గోలుపోయిన సాధు
వధ లీల నీహింస ♦ వ్యధనడచునె ।

తే॥ గీ యనుచు దమలోనిభావంబు ♦లప్పుడప్పుడె ।
పైకి నుబుకగ తద్బాధ ♦ బాపుకొనుచు ।
గనుల జలములు జలజల ♦ గారుచుండ ।
లేచి దుఃఖించిరా వీరు♦జూచిచూచి ॥

సీ॥ పాపంబు లెరుగని ♦ పావనాత్ముడితండు
వైకుంఠమున కేగు ♦ వాదు లేదు ।
దుష్టులలో నిట్టి ♦ శిష్టుండు నిలుచునే
కాకులలోనున్నె ♦ కోకిలంబు।
స్వాతంత్ర్యమిప్పించె ♦ జవియైన చూడక
సాగుచునున్నాడు ♦ సాధుడిప్పుడు ।
పాపభూయిష్ఠమై ♦ పరగెడు నీభువి
సత్యమీలోకాన ♦ సాగదింక ।

ఆ॥ వె॥ పాపపంకమందు ♦ బడెనుబో నీభువి ।
ధర్మపథమునందు ♦ దరలబోదు ।

కంచె పెరిగి యణచె ♦ కల్పవృక్షంబును ।
బరమధర్మమోషి ♦ పతనమాయె ॥

తే॥ గీ॥ రథము వీథుల జనుచున్న రథ్యలందు ।
సౌధములయందు భూరుహ ♦ శాఖలందు ।
నభ్రకథమందు నల్గన ♦ నలరువారు ।
పల్కిరలీల భావముల్ ♦ భక్తి గరుగ ॥

చ॥ చరితమునందు నెవ్వనికి ♦ సాధ్యమది విధి సర్వదేశజుల్ ।
పరువముతోడ మున్నన ♦ ప్రాచి ప్రతీచియు స్వీయదేశజుల్ ।
నిరవధి ప్రశంస తన ♦ నిర్మలపద్ధతులన్ గ్రహించి యా ।
చరణమొనర్ప జూచి మది ♦ సంతసమొంద మహాత్ము నట్టులన్ ॥

తే॥ గీ॥ వృత్రు జంప దధీచియు ♦ వెన్నుటెముక ।
శిబియు దనువును, బిట్టకై ♦ శ్యేనమునకు ।
క్రీస్తు శిలువను ప్రాణంబు ♦ బ్రేమనొసగ ।
బాపు హిందు ముస్లిము చెల్మి ♦ బాసెమేను ॥ 170

ఉ॥ ఈతఱి మించిపోయినని ♦ కొన్ని యుగంబులు పోగగల్గునో ।
యాంతతి దేశభక్తియను ♦ నగ్గిని హవ్యములీల దేహమున్ ।
బూతనలీన భావముల ♦ బొల్చుగ ప్రేల్చుఘనున్గనంగనం ।
చాతఱి నాజనుల్ దరుల ♦ యాదల నెక్కరి బాపుజూడగాన్ ॥

చ॥ పురమున బాటలన్ జనిగ ♦ బూజ్యమహాత్మునకున్ జయంబు శ్రీ
కరముగ హిందుముస్లిముల ♦ గాఢపు మైత్రికి జేయుటంచు, సు
స్థిరతర నవ్యభారత వి ♦ శేష త్రివర్ణపతాక నిత్యమున్ ।
వఱలుత జేయుటంచు, సుమ ♦ వర్షముల౯ దగిబోసిరాతఱిన్ ॥

శా॥ శ్రద్ధాభక్తులనొప్పి నాజనులు వా ♦ చాతీత ప్రేమోద్ధతి౯ ।
శుద్ధాంతఃకరణాల నాతఱిని నా ♦ శూరాత్మ దర్శింపగా ।
బద్ధాంచత్కరులై, మహోత్కటమనో ♦ వైక్లబ్యభారోత్థన ।
వోద్ధూతాశ్రుప్రవాహదూషితముఖం ♦ బుల్ర్వాల్చుచున్ సాగగన్ ॥

ఉ॥ స్మారకసౌధమల్లదియె • చాందిని చౌకదే, వీనిదాటి యా ।
చేరువవీధినే కరుణ•శీలుని సాహవమేగు, వీధులం ।
దేరు పదంబు ప్రక్కనిడి • యొంగుద ... లేగు గావునన్ ।
నేరుపుతోడ సందులను•నిల్చికనుంగొనబోద మీతతిన్ ॥

తే॥ గీ॥ అనుచు వీధుల నరుగుల • హర్మ్యవీధి ।
ప్రాగ్భాగాల దరువుల • నవనిధరపు ।
జనుల దరులందు వ్యోమాన • సకలదిశల ।
నిండి కాంచిరి భారత • నేత శవము॥ 175

ఉ॥ ఈవిధి నా త్రితో హృదయ•మొంత యుసుఃఖవిశీర్ణ భావముల్ ।
జీవితరాగపద్మవని • చెల్వొదొలంగ గలంగ బైపయి ।
న్దేవగ జేర బైకుబుకు • తెట్టన నందరి యానవంబునలా ।
జీవవిహీన ప్రేతకళ • చెందెను నయ్యెడ జిత్రవద్ధతిన్ ॥

చ॥ అటజని రావిధిన్ జనులు •యారెయనేకముసందుగొందులన్
బటుతరలీలమించు ఘన•పట్టణమందలి తారుబాటలం ।
దటమట లేక దాటి ఘన• మయ్యోడివం తెనలెల్ల నెక్కి యా ।
కటితమకంబులన్మఱచి • కాల్వెరరక్తపుగోట్ల జేరగా ॥

ఉ॥ రాజులనేకులామొదల • రాజితనాకపథానుగాములై ।
తేజముమీఱగాజనిరి • దివ్యమహత్త్వయుతాత్మవృత్తులై ।
యీజనవంద్యు, సద్గుణగ• ణేశ్యుని, నీయెడ వీరియందు దా
బూజితలీలను క్తవిధి • బోలునటుండపగ, బాడియౌట చే ॥

శా॥ దేశోద్ధారముకై, శతాబ్దివెనుకన్ • దేహాభిమానంబు, లిం ।
కాశా సంతతుల్ సువిశ్వలతనా యాభంగుల ద్రుంచనా
వేశోదగ్ర మహోర్మిమాలికల, వే• వేభంగులన్ జీవితా ।
దేశాల్ జెనలాటలాడిరిగదా • తేజోనిధుల్ గావునన్ ॥

ఉ॥ వాంటు ప్రాణమానధన •వాంఛలనింక మనప్రవృత్తులున్
...కి గౌరకేహ్యనయ• సేవితమైన స్వతంత్ర తేప్సితి ।

తూరతి బద్ధకంకణుడై • సర్వముత్యాగ మొనర్చియుండి దు |
ర్వారపుఘోరకారగతి • బొల్పడి పాసిరిస్వస్వతంత్రతన్ ॥ 180

ఉ॥ ఈమెడ రాజకీయమును • నెందునుసత్యమహింసయున్ దగన్ |
బాయక నీతిరాజ్యమున • భాసిలునేవిధినట్లియొప్పగా |
జేయుడు, దేవతాంశమున • జెన్నలరారెడు మీరలందఱున్ |
బోలిన సత్వరంబెకన • బోయిస్వరాజ్యపుగమ్యమామెడన్ ॥

చ॥ అనుచువచించి జీవితము • నందున దానినినాచరించి, యూ |
యనువున రామరాజ్యరుచి • యందఱికిన్ దగజూపి, శత్రులన్
దనవున క్షేమతో గెలిచి • చాతురి 'భారతభూమివీడుడీ' |
యని మనయాంగ్లభూపతుల • నందఱి తక్షులనుండిడింపడే॥

ఉ॥ అట్టిసుగాంధి యీచిరుత • యాభువి, నీఘన కాలవాహిని |
నెట్టన నొక్కబొత్తుటిని • నెట్టియనంతసుషుప్తిజెందునీ|
జెట్టులుతుల్యతే లలిత • చేష్టన, కీఘనకీర్తి మూర్తికి |
పట్టున శాంతిసద్వనవి • భాసిత కల్పలతామతల్లికిన్ ॥

ఉ॥ పావనజీవుడీతడు స్వ • భావజమౌనిజ దేహపాపమున్ |
సేవయు ధర్మశీలమను • శ్రేష్ఠతమాగ్నులఁ వేల్చినాడు; నా |
తావును జేరరాడని సు • తన్వగబంపె తదీయరూపమున్ |
సేవలొనర్పదివ్యమృదు • శీతలవాతసుహస్తమంటుటన్ ॥

చ॥ అనగనువీచెనా మెడల • యామునశీతజలోర్మిమాలికా|
వన సుశిహారహారి, మృదు • పద్మ సుగంధ రజోభిషంగమై |
చనియెసి చల్లగాలి. కలి • జాల్మత నెల్లను నొక్కయూపునన్ |
మనుగడలేక మాన్పుక్రియ • మానవమానసమాననీయమై॥ 185

సీ॥ హార్దింజి పీధియం • దతిభక్తియుక్తమై,
వైమానికులు చల్లు • విరులవెలసి |
ఢిల్లీజైలులవారు • కొల్లగా వెదచల్లు,
పూలగుత్తులతోడి • పూజలంది |

యొచ్చోటగాంచిన • నిలయానినటులుండు,
జనమానసంబుల • ఘనతనించి
వినువారివీనుల • విభ్రాంతులను జేయు,
జేజేల దిక్కులు • శీర్ణమొంద।

తే॥ గీ॥ నాల్గువేలగు యోధులు • నడచిరాగ।
వేయి వైమానికశ్రేణి • వెలయుచుండ।
నూటు నావికవీరులు • చేరికొలువ।
పదియులక్షల జనములు • భక్తిగనగ॥

సీ॥ దేశచరిత్రలో • చిరముగ వెలుగొందు,
రసప్రతి సైన్యముల్ • రాజిలంగ
ననుపమ త్యాగాన • కాలవాలంబైన,
మదరాసు సేనలు • కదిలిరాగ।
సునిశిత మేధావు • లనదొప్పు బెంగాలు
రథములవారలు • రంగుమీఱ।
జూచువారలచూపు • సుభ్రాంతుచులచే
రాజిల్లుకవచాల • రాజిదనర।

తే॥ గీ॥ రాజప్రతినిధి యశ్వాల • నొజనడవ।
కాంతినా "జమాయతు" నైశ్చిక భటులొనర।
బాలభటకోటి దిగుఁబున • వచ్చుచుండ।
వహ్ని రక్షకనికరంబు • భక్తినడువ॥

ఉ॥ వచ్చె మహాత్మ్మ వాహనమ•వారిత ప్రేక్షక భక్తిభావనల్
ద్రచ్చి, విహాయసంబమర • తజ్జనకంఠ విముక్తరావముల్
నిచ్చలు, 'జేమహాత్మ్మ' కన•నించుచుభూమినినానసుంబునున్
గొచ్చి వియన్న దీజలజ•శోభలమాలగ జేయనత్తఱిన్॥

ఉ॥ దూరమునందుగాంచి జన•ధుర్యుడు దారితెమల్పసాగె, దో
స్సారుడుహాటటుకేటనట• జాయుయుగూంతులు, సేనతోడురా

ధీరజవాహరుండు సహ•ధీరిత ధీరత మోము వాడగా ।
నూఱడిలంగ జేసెను జ•నోదధి పొంగులడంగ నత్తఱిన్ ॥

ఉ॥ 'బాపుముఖంబుగాంచిన భ•వాబ్ధిభరంబు దొలంగ జేయగా ।
నోపును, మామనోజలజ•యూథము లెల్లను విచ్చి యాశతో ।
దీపక శుద్ధసౌరభము • దిక్కుల జల్లగ జేయునంచు చే ।
సైపుచు మీరు మమ్ముతుది•సాటి గనుంగొనరీరె బాపునిన్ ॥

మ॥ అనియావేశముతోడ బ్రార్థనల జే•యున్ బాలురున్ వృద్ధులున్ ।
వనితారత్నములున్ సుశిక్షిత ప్రశాం•తుల్ మహాపూరుషుల్ ।
మనమందంతకుమున్న క్రేళ్ళుగుకుప•మ్యగ్రార్ధియొక్కుమ్మడిన్ ।
గనులందాటి మహాప్రశాంతమున నే•కస్పంద నిస్తబ్ధులై ॥ 190

ఉ॥ నాదు దరిద్రసోదరుల•నద్దరియుంగను నాపునాడవా ।
నాదరియం జేయున్నటుల•నాథుని మోము నుదోప, జహ్వారుం ।
డాదరి భావనిస్స్పృహత • నయ్యెడబొందె, జనావళుల్గనన్ ।
వేదనతోడ బల్విదిరి • ప్రేమను బాపుశవంబు జూడగన్ ॥

తే॥ గీ॥ పూజ్య యమునాజలంబుల • బూర్వరీతి ।
తెచ్చి సద్భక్తి, నతిపూజ్య • దేహమునను ।
భూమిపైనను జల్లియు • బుణ్యమూర్తి ।
సర్వజనదర్శనీయముగా • స్థానమునను ॥

ఉ॥ ఆశ్రమవాసులా మొదల•నన్విభు దేహము నన్యసాధ్యమౌ ।
విశ్రమదేశమందు ఘన•విశ్రుతవీరసమాధిమందు నం ।
దాశ్రుతిఘోషతోడ హృద•యార్తి రవంబులు మేళవింపగా ।
నశ్రులధారలా యమున•యప్పుల నప్పుడు తొంగిచూడగాన్ ॥

ఉ॥ ఉంచిరి. దివ్యవాసనల•నొప్పుచు శుభ్రసుగంధద్రవ్యశో ।
భాంచిత గంధకాష్ఠకృత•మైన శుభోన్నత శయ్యపైన, దీ ।
పించు గుణాఢ్యుకాయమును•ప్రేమను దీచి శిరంబువెట్టి, య ।
ర్పించిర పెల్లు ప్రేక్షకులు•వెంట నయంత్యనమస్కృతుల్ వెసన్ ॥ 195

ఉ॥ రాఘవ రామనామ శుభ రావములా యొకమిన్ను గుట్టి, గా
ఢౌఘములింక గా శ్రుతిశుభ్రోత్తమగానములున్ జెలంగె, నా
హా ఘనభక్తి శౌతకీ యములా యెడ సాగెను నాకలోకముల్
మేఘ సమానఘోషయును మేదురమై వినవచ్చె సత్తతిన్

మ॥ అరరే పెట్టిన మేజుదాటుగుబజారాఘూంభోధి వీచీపరం
పరగా లాశ్వేత శిరోభి వేష్టన సుధా శశ్యాత్త ఫేనోత్థముల్
వరకాంతుల్ ఘనశాంతి కాంతులవహించ పన్వో సమీపించు, నీ
పరమోదారసు విహ్వసంస్కరణ మార్ పన్గారణం బౌనొకో॥

తే॥ గీ॥ ఏమహా శాంతిపెంపొప్పె నింతయంత।
పేమవెల్లువ దరియుంగ సాత్త్విజనులు।
సందరమై ముంప గర్మమున్ సాగదే మి।
మాతకౌగిటిలో ఒడ్డ మరణ మగునొ॥

ఉ॥ అంతట మారుటు బేటను నా యుద్ధ సుశిక్షిత సైనికుల్ మహా।
శాంతతతో సుదారగుణ చాతురితో ఘనదర్ప మొప్పగా।
వంతమునిరగియున్ జన సుభావసముత్థిత వార్నిధిన్ గమున్
వింతగనడ్డుకట్టవలె వేగనసంగనె సాగెగర్మముల్॥

ఉ॥ రామునినామమే ధనము శాస్త్రవ్యాసు వేదపురాణములకు లే।
నీమమతోడి గానములు నిత్యము వానినె యభ్యసించు, నా।
రామశుభాంక శర్మకుడు రాజితలీల బఠింపనాతఁడిన్।
ధీమతి రామదాసుడువిధిన్ బొనరించెను గర్మముల్వడిన్॥200

ఉ॥ గాంధిమహాత్మ్మ పూతతము కాయము నెయ్యది కప్పతేరిపై।
గంధసుమాల్య లేపముల గాంతు జనించెడి పూజ సల్పిరో।
బంధవిముక్తికై యతని భావమునందెది చిత్రితంబొ,యా।
బంధవినాశినా భరత భాగ్యపతాకను బూన్చి రాపయిన్॥

ఉ॥ చేరిన రాయబారులను, జెన్నువహించిన మానికంబు నా।
వీర 'చిలూయిలో' యపుడు విస్మితమైన జనాళి యాదరం।

పారని గౌరవంబుల ననన్యవిధిన్ వెలిబుచ్చి కాంతిసో ।
ప్పారెడు పూలదండనిడె భారతభాగ్యవిధాత సన్నిధిన్॥

తే॥ గీ॥ రాయబారులెల్లరునట ప్రథితభక్తి ।
వారిదేశాల ఘనతను గౌరవముల ।
సూచకములైన సుమహార సూచనలను ।
పాదసన్నిధినిడగ నపారమాయె ॥

ఉ॥ ఆతని సర్వకర్మమును నేర్పడ ముక్తవిశాలభావనర్చియ ।
త్యంతసుదుస్సహంబగు ననగ్నిశిఖల్ శిరసుల్ దగుల్చుటల్
నంతనొనర్చె శీర్షపద భాగములెల్ల వణంకనశ్రుల ।
శ్రాంతముకన్నుదమ్ముల విశాలదళంబులనుండి రాలగన్ ॥

ఉ॥ న్యాయపథానుయాయులగు నట్టిమహాత్ముల గూరుగానకే ।
పోయెడి గ్రుడ్డిలోకమున బోల్పగవారల గాంచె జోదులన్ ।
బాయనతండు, వర్ణగుణ భావమెఱుంగుచు ధర్మనిష్ఠతో
జేయగ వైశ్యమానిడగ జేరిన వైష్ణవు డేగుదెంచగాన్ ॥

ఉ॥ మాటలు రాజనీతి శుభ మార్గములందలి దివ్యదీపికల్
పాటలు సత్యశోధ్యసిత భారతి దివ్యపదప్రవృత్తులన్ ।
మాటలు బాపునీతులక మూల్యపువ్యాఖ్యలమాల్య దేశముల్
తేటవెలుంగు సూక్తులకు దివ్యసుపేటిక లీమనీషికిన్ ॥

ఉ॥ పూతచరిత్రఘోరవధ పూర్తిగ నెఱింగిన గ్రామవాసులా ।
చేతమనంబు లోకపరి తీవ్రననిస్పృహ జెంద, స్వీయమా ।
ప్రాతగుగోర్భృతంబుగను పావలదెచ్చి మహాత్ము మంటలం ।
దాతతభక్తితో నచట నాచితినాహుతి జేసిరయ్యెడన్ ॥

ఉ॥ వేల్పనమంటలలోకసవు వీధులబర్వగ, నల్ల్రపేషుల్
నిల్చిరి వేమహాత్మువయి నిస్తులభక్తితరంగితంబుగా ।
దాల్చిరి శాంతదూతకును తాల్మిపి నేకని మౌనమానమున్ ।
వాల్చుచు మస్తకావళిని వార్యసునిశ్చలచిత్తవృత్తులన్ ॥

ఉ॥ ఆసమయాంతమందున మహాత్మ! యతీతగుణాభిరామ, యు।
ద్భాసనియుజ్యమాన నిజపావనజీవిత సర్వ కార్య!వ్య।
త్యాసవిహీన వాగ్విభవ • ధర్మమునోజ్జ సువృత్త!యీనరా।
వాసమువీడిపోయెదవె?•పాసితిమే నినుజూచుభాగ్యముల్ ॥

ఉ॥ ఆదరభావుడాధునిక•మౌ మన భారత భాగ్యయాత్రముల్।
వేదనియుక్తసత్యము మ•హిమ్మగు సత్యహింసమార్గమున్।
నాదుచు దీవ్రవేగమున •సర్వజనమ్ము వధంబుజేర్చి, యా।
మీద సురాజ్యసిద్ధిని సమీపము సేసిన బాపులేడికన్ ॥

సీ॥ దక్షిణాఫ్రికయందు • దనను మోదమొసర్చె
  ననిగొట్టు ముష్టిముగ నెడి నగవు।
పరదేశవస్త్రాల • పావక జ్వాలల
  పాల్సేయుపట్టున • బరగు నగవు।
తన్నవకీదోసి • తన్ను చునుమిసిన
  యతని క్షమించుచో • నమరునగవు।
అతిభక్తినిసిగొర్కి • నాభరణాలిచ్చు
  చిన్నపిల్లగోసరు • వన్ననగవు।

తే॥ గీ॥ స్త్రీలు తమ మేలి నగలెల్ల • దేశమునకు।
సిలువపోపునుగాచి చ • నిలువనీలచినీవు।
ప్రేమదళ్లూ ల్లతగీరించు • ప్రియపునగవు।
గాంచమాయెంక గాంచ మాఘునునినగవు॥

చ॥ పరగబదాలు నేల గృహాంభాగములందున వేణుహస్తుడై।
తిరిగెను మోహనాంగుగని • తేరిరి ద్వారక సమ్మనీశ్వరుల్।
తిరముగ భారతావనిని • దివ్యసువేషపుమోహనాంగముల్॥
వరలక కోట్లవాక్సుధను • వాంఛలదీర్చుమహాత్ముడేగెనే ॥

ఉ॥ ఎరికి నెట్టికష్టము • నేసమయంబున జేయునట్టి నీ।
వారయ మాహ్వానంతరములందునదుస్సహదుర్నిరీక్ష్యమా।

నారని చిచ్చు ప్రజ్వలితమౌనటు చేసియు, జీవితాశ లే ।
తీరునన కేసంబగు విధిం బొనరించుట పాడియే ప్రభూ ॥

శా॥ అన్నా గాంధి! భవత్కృపారసవచో వ్యాపారసారంబుతో ।
నెన్నో దేశములందు వత్సలతయు న్నైకత్వమున్ స్వేచ్ఛయున్ ।
గన్నా రాజకోటిభాగ్యములతో గల్యాణసంయుక్తితో ।
జన్నే యీ క్రియ మమ్ము వీడి జనుట ల్సాద్గుణ్యసారావధీ॥

ఉ॥ భారతభూమి శ్రేష్ఠతము వస్తువులెన్న హిమాద్రి తాజియున్ ।
ధీరప్రభావిశాలుడును ధీమహితుండగు గాంధియున్ గదా ।
యారమణీయమౌ త్రిదయ మందుల జన్మయమూర్తి గాంధి మా ।
కారసిమంటమా యెడద లందున దార్కొన జేసిపోవునే! ॥

సీ॥ సుమసమకోమలుల్ శుద్ధమానుబుద్ధయు
దాల్పంగ మృదుభాషణా దర్శనములు ।
నాగర్భధనవంతులా దరింపగ బల్లె
చేపనులాస్తికి జేటగొట్టు ।
హిందువుల్ రక్షించు సుందరగోమాత
యానాఖిలాఘత్తుట నేడు పలుకు ।
హరిజనుల్ వేషిపోవ నాగును నాపాణి
యుపకసవిధతోడ నుద్భాసి ।

తే॥ గీ॥ యనెడిసమయూల నట్టులెట్టు హాస్యలీల ।
లగ్గజాంస్త్రగభీత చమత్కుర చతుర ।
వాక్యసంశుద్ధి, సత్తాత్త పరిధితశక్తి ।
వీపలో సన్న మియాన్యక్తి కానమౌయిక ॥

శా॥ బాపూ! భారతదివ్యశాంగరిపు, మహాపాశ స్వాతంత్ర్యబులన్
మాపున్నేపున స్వసాధ్యనవధీ మాహాత్మ్యశోభాప్తితో
నాపవ్రాకి బ్రిటీషుదుర్గయుకతో రాగిచ్ఛిల్ దివ్య వేప్రే ।
మాపూగంబుల నాదచింబుమయమున యాత్రా! కాంచమా బాపూజీ॥

చ॥ హరిజనులేగ రానిజగమందున • నాహరియుండఁబోఁడు; నే
నరుగఁగఁబోవనయ్యెడకు • నాహరివారసులేగకున్న సు ।
స్థిరమతి నంచు మానితిరి • దివ్యగళంబునఁ జూడ; నట్టి సుం।
దరహృదయాబ్జులైన, తమ • దర్శన మేక యవౌనె యూపమున్ ॥

శా॥ తల్లీభారతమాతగన్న సుతుని మాం • దన్నేమనీలోకమం ।
దుల్లంబుల్కడు వ్రీలగా నెటుల • శోకోదగ్రభావంబుతే ।
తెలంబానటు సర్వచేత ననమ • స్థిత్యంతహాకారము ।
ద్యల్లీలందివిదిక్కులన్నదుల ను • ద్భ్రాంతి న్దగంజేసితిన్ ॥

క॥ నగవుల • నడతల గ్రియలను ।
వగలను, జతురోక్తియుక్త • వాక్యచరనలో ।
దగవుల • వ్యాపారంబుల ।
జగముల నీసాటి యన్య • పరసుండేడీ ॥

సీ॥ 'తమ్ముడా'యని యొక్క గౌర్యాభాగ్యంబిలదిన
సద్గుణంబులవన్ని • చక్కవచ్చు ।
'ఈయరా'యని చేతి • నింపుగా జాపిన
పీనాసి యౌదార్య • విలసితుడగు ।
ప్రేమజూపుటె ధర్మ • విధమని చాటిన
బెబ్బులిభాగంబు • బీతిజూచు ।
నామాటవినరన్న • యార్యలోకంబెల్ల
బాచమువర్ణంబు • బైకిదీయు ।

తే॥ గీ॥ నౌర మంత్రంబో, మాయమో • యింద్రజాల ।
కాయోకక్తి వి జ్ఞాన • చతురబలమొ ।
లేకయున్నియు రూ • పొందెనోకదయ్య
అట్టి శ్రీగాంధి నేటితో • నవని లేవె! ॥

ఉ॥ ఈవిధిబల్కుచుం గనిర • హీనగుణాఢ్యునియంత్యసత్క్రియల్
భావవిషణ్ణులై ప్రకృతి • బాధవిదారణజేయు పద్ధతుల్ ।

భావములన్దలంచుచును • భాష్పసమన్వితనేత్రయుగ్మలై ।
గావములం బొనర్చుచు గ • ళంబు దిప్పుచు దుఃఖమగ్నులై ।

ఉ॥ తమ్ములఁ బిల్చి ప్రేమరస • మాధురి మా హృదయాలఁ జొన్పి స
త్యమ్మును, ధర్మమే సరణి • నాచరణంబునఁ జూపినట్టి, మా
ర్గమ్మును. జూపు బాపిటుల • గన్నులకుం గనవౌనె యంచు భా
వమ్మున నెంచు బాలికలు • బాహులఁ గుచ్చి పఠేలు సయ్యెడన్ ।

తే॥ గీ॥ మీర లేకాదు దళిత • నేరకుఁడు ।
నిలచియున్నట్టి వాడను • నేనుగూడ ।
నబలసమమైతి నసిచూటు • నతని బోలె ।
జాలనొప్ప పఠేలంత • బాలతోడ ।

శా॥ మంటల్ వ్యోమము పీఠుఁ బరువడ • న్మధ్యస్ఫురత్కాంతితో
మింటన్ బర్వెడి రవ్వలొప్పున చటుల్ • మేకొన్న క్రొంజీకటిన్ ।
మంటిం జెందు మహాత్ము చెయ్వుల సితం • బా భావిచారిత్రిలన్
న్నింటన్ ద్యాగపుఁ జిహ్నలో సిటులెప్పీ • తి వ్వెల్గుగా యున్నటుల్ ॥225

శా॥ జ్వాలల్ వ్రేంగి మహాత్ము దేహము మహా • వ్యంబున్ దగన్ వ్రేల్చ్వ,స
చ్ఛీలుం డగ్గిని నేకత న్నొబ్బరయగా • దివ్యుల్ కడున్ హావ్య సే
వాలోలత్వమునం జెలంగగను న • వ్వారిన్ దగన్ దృప్తి, దా
లీలం జేయగ రువ్వ హవ్యకబళా • లే నారవల్ వ్బెల్వడెన్ ॥

మ॥ కుగమై, రూపవిహీనమైచ నెసరయో • సచ్ఛీలు దేహంబిటన్ ।
పరపుణ్యాత్ము నిదివ్యభావములనే • వాగ్రూపలాలిత్య, సు ।
స్థిరవిజ్ఞానసుమూల్యకంబులయి యొ • త్రేశుత్యాలంకారమై ।
తెరలున్నాయి క నేమి కార్యమని చిం • తాముగ్నుడ య్యెన్ పటేల్ ॥

ఉ॥ ఈ విధిభూమియాకసము; • నేడ్రై అస్వర్గము; క్రిందిలోకముల్ ।
దైవనియుక్తమై పరగు • ధర్మము సత్యము పుణ్యపాపముల్ ।
భావక్రమాగతంబులగు • భారతరాజ్యయశోనాడ మి ।
ట్లేపరతిక్రమించుమని • నెంచు పటేల్ బదురీతినుండగాన్ ॥

ఉ॥ ఆకసవీథి గాంధి నిజ • మూర్తి నిష్పుడహింససత్యముల్ |
లోకమునందు జాటి, పర • లోకమునందుల స్థాపనార్థమై |
ప్రాకటరీతి సాగెనన • నాగ పతాకలు వెల్ల సద్ద్యుతా |
నీరము భానులై ప్రమదలు • నీ పుర మానసము జేసి పాతెసీన్ ||

తే॥ గీ॥ పశ్చిమాంగనయూనానా • పరిభవాంకలవి |
యచ్చపు దెలిమబ్బుల • రచనచే |
మలరవిడి; శ్యామలాకార • కళలఁగూర్చి |
దాసి క్రింద స్వరాజ్య శ • తాబ్దయుగ | 230

ఉ॥ వీనుల శాంతకీర్తనము • విప్పుచు మజ్జ్వలవృత్తి శిష్టులా |
ధారణరీతి మిచ్చెను గ • దా నవ శత్రుల రక్షసేయు, నీ |
దారినిబోవువాడిసని • దద్దయు మన్నన సేయు, నాహ్వదిన్ |
జీవియునైన నిత్తునని • చెప్పె యతీ విప్రులంకె సూక్ష్మమున్ ||

మ॥ మొగలందొక్కటి, దాని పైనొకటి ము • ప్పొల్లూపు నామీద, న
య్యుదధిన్ వెల్గెడి తత్ప్రకాశపు మహా • నోడన్ వెలిగెన్ నిమ్నముల్ |
సుదయానాంద్రము నిసర్గునాముకీకరి • శోధన్ బ్రకాశింపగా |
నుదయంబున్ దగ వృద్ధిగాంచు, చపలం • బుంపైర్ సదా యుక్తినాన్ ||

ఉ॥ అంతె మహాత్ము దేహము మ • హాసలకీలలదగ్గమానమై |
సుంతయునన్ జనావళికి • జూపాలకోపనిభస్మమాయెగా ! |
వింతగ బంచభూతములు • వేర్పడు నాత్మను గూడ దేహమా |
నంతననవ్వి వేజునన • నంతయు జేరెను భస్మమే ముకున్ ||

చ॥ అమృతదేహమా యెగామునల • నంగజ విడిన యా మహాత్మ, సా |
జముగను సత్యసత్పథవి • చారరతుం డెటులేల నేటిగా |
సముజిహామాచలోద్భవ మ • హాంబువిరాజిత సత్పవిత్రవాహ, మా |
గమనుతగంగి యాత్రిపథగా • మిని యంబుధి జేరకుండునే ||

చ॥ అసిజనులెల్లనొక్కపరి • నాథును పావన దేహమంత లో
గనబడకుండబోవుటయు • గాంచుచు నిగ్ఫ్రియు జెందిరెన్నులన్ ||

గనినదినమ్ము జాలక వగన్ జగమెక్కటియైననో, యాత్మయున్ ।
జనునొకొ మిథ్యయైయును విచార తమస్సునిమగ్నులైరటన్ ॥ 235

చ॥ నియతతరస్తోత్రంబయిన నిర్మలకోమల దివ్యపద్మమా ।
భయదనిదాఘసూర్యకర పాళిని గాంతి దొలంగినట్టులన్ ।
సమువిషయాన్వితుండగుజ నానను జహ్వారు మోముదమ్మియా
డఖతుసిబాయుగాతిరిసి ద్వాదశవత్సరశోభగోల్పడెన్ ॥

చ॥ జనులసమాజమందులను జాతిరిసంధులనన్ని వైఖరిన్ ।
జనుచు జనాళిసభ్యుచిత శాంతినివర్తిలజేసి, బాపుపై
ఘనఘనదీపారగా, నిలచు, మానముదాలుచు, బొమ్మరీతిగా ।
గనబను కాంతిహీనత వికారముజెందును జహ్వారాయెడన్ ॥

ఉ॥ పేరలునేగనొక్కపరి పేగవరేణ్యుని భస్మరాశికిన్
జేరినమున్కృతుల్దగను జేసియు, దగ్ధనుస్పృశ్యభాగ్యవి।
స్తారసుపుణ్యభాసురల తాంతమునో యొకకేకనో తుదిన్
దారమునో శిరోజమునో ధన్యత గైకొని యేగగోరెదన్ ॥

చ॥ అనుమతి నెవ్వరున్నదల నాయెడ నెన్నరు, మానముద్రలో ।
గనుగనమూసి భాష్ప జలకంబులు తగ్ధనుకాన్చిచింతనం ।
బనులనెలంజనంగనవి యుంటితరీతిని బెట్టుకొన్నవల్ ।
మానముద్రశాకీసి గ్ధముగ మానుగమూర్తినో స్తబ్ధన్దగన్ ॥

ఉ॥ ఎచ్చటనున్నవారమెయి కేస్థలికిన్ జనువారమో, కటా ।
సచ్చరితుండుచక్కగను జూచితరంబగు సత్స్వరూపమున్ ।
ముచ్చటగాంచుచున్ మహితుముద్దుమాటలు హింససూత్రముల్ ।
నిచ్చలుపన్యసింప గననేరముగాగలనైననోచమో ॥ 240

చ॥ అనితలపోయగానదియు నాశయబద్ధమెకాగ, నాత్రినే ।
మునియఘనన్దపోనియును పూర్ణితఘస్మమునుంచిబాపునిన్ ।
మనకొసగంగరాదొయని మానసమందుల, నక్కయాశగా ।
గను ప్రతిమానపుండటను గాలుకదల్పడదేమిచిత్రమో ॥

ఉ॥ ఎల్లరుఁ బ్రేమతో సుహితు ♦ నేర్పడ సూచన జేయు ద్రవ్యముల్ |
నల్లలితంబుగా గొనిన ♦ సాక్ష్యముగా నిక భావివారికిం |
కెల్లిని నేమియుండదిట ♦ నించుక భస్మము దైన నిత్తగా |
జెల్లరొ! దానినాసనిట ♦ జేర్పుడి రక్షక సైన్యమీయెడన్ ||

తే॥ గీ॥ అనుచు జవ్హారు సర్దారు ♦ ఘనుడు మాంటు |
బేటనాతని సతియును ♦ బ్రియమెలర్ప |
రాజగోపాల ప్రభృతులు ♦ నోజబల్క |
నటుల నియమించి ఘనులెల్ల ♦ నరుగనున్న ||

ఉ॥ అంతమహాత్మునంచయన ♦ ముచ్చటమూడవనాటఁ బొద్దుటన్ |
శాంతవిశుద్ధమానసము ♦ సాదరభక్తి ప్రసన్నభావముల్ |
చింతనడంపగా వచన ♦ సీమయు గద్గదికంబు వ్రాత మ |
శ్రాంతమునూపు కోమలవ ♦ సంతలతం దలపించి యొప్పగాన్ ||

తే॥ గీ॥ జరుగువని పల్కె నాయెడ ♦ సారగుణుడు |
కర్మజరిపెడివాడు ప్ర ♦ కాశకీర్తి |
రామదాసుకు చింతాభ ♦ రమ్ము లోన |
జిత్తదార్ఢ్యము మెఱుపునా ♦ జీకటిదగ ||

సీ॥ అలవసంతంబులో ♦ నడయాడు పద్మిని
నెడబాయు నవపద్మ ♦ హితుడనంగ |
సర్వవిద్యలొసంగి ♦ సాకు సద్గుణునొజ్జ
సత్కరింపక యేగు ♦ ఛాత్రుడనగ |
మధురసయస్సుల ♦ మానుగా ద్రాగియు
జన్ముగుద్దిన క్రూర ♦ చరితుడనగ |
సకల శక్తులొసంగు ♦ సర్వేశుగానక
మాయోపహతులైరి ♦ మనుజులనగ

తే॥ గీ॥ నచటజేరిన జనముల ♦ ల్లంతనంత |
ప్రేమబంధంబు లోకవైపు ♦ ప్రీతిలాగ |

పరికృతి బాధలింకొకయెడ ♦ బరిఢవిల్ల!
నరుగ మొదలిడిరిండ్లకు ♦ నధికచింత ॥ 245

ఉ॥ కొందఱికెంతకాలమిటు ♦ కూర్మిని వేచిన బాపు దర్శనం ।
బొందగనోచమంచు మది ♦ బొంగెడి దుఃఖసముద్రవీచులన్ ।
గ్రందుగ మున్కలాడి, నిజ ♦ కాంతల కూతుల హాసశోభలం ।
జెంది వెలుంగు సంసరణ ♦ సీమలదాటి గృహాల జేరగన్ ॥

ఉ॥ అంతట బాపుజీ తనువు ♦ నందుల ప్రేమమదిబ్బడింపగా
నంతటదివ్యపూరుషుని ♦ యాదరమే యొకరాత్రి నిద్రనొ ।
క్కింతగమాని యాతనికి ♦ నెక ప్రియంబగు నట్టిదానిగా ।
వింతమటంచు గొందఱట ♦ వేగ సుభక్తి నియుక్తచిత్తులై ॥

ఉ॥ రాముని నే స్మరించుమట, ని ♦ రంతర రామునునామ కీర్తనం ।
బామునివంద్యు సేవయు మ ♦ హామహుగోపకిశోరు సూక్తులన్ ।
నీమమునన్ మహాత్ముడు పు ♦ నీత వచఃపఠన క్రియావళుల్ ।
ప్రేమమునం బొనర్చిరి స ♦ రేఖకులైననుగాని పద్ధతిన్ ॥

తే॥ గీ॥ రేయి యంతయు జనము లా ♦ రీతి గడప ।
దివ్యకాంతులు నల్దెసల్ ♦ తేజరిల్ల ।
జల్లు దినమణి, జ్ఞాన భా ♦ స్కరుడు లేని ।
యుర్వినొల్లక మంచునం ♦ దుదయమయ్యె ॥

సీ॥ కన్నీరు కాల్వలై ♦ కారంగ దుఃఖించి
యామినిజాగర ♦ మమరజేసి ।
ఏకాంతమునువిన్న ♦ నెలుగెత్తి బాపుజీ
యనియార్చి లేడంచు ♦ నలమటించి!
కాశ్మీరునం దేమి ♦ కావింతునని ప్రశ్న
గావించి కలయంచు ♦ గలతజెంది ।
పంజాబుపడతుల ♦ పరువును గాపాడ
నేకె సైనిక సేన ♦ లేక క్రుంగి ।

తే॥ గీ॥ నిమిషమొకవత్సరంబుగ ♦ నిశియెయుగము |
గాగ నెటొ కాం పచుని ♦ గడపి వేగ |
కనులబడిసన్నిసుమముల ♦ ఘనత హారం
ములుగ జేకొని జవహ్యాకే ♦ ముందునడచె ॥ 250

ఉ॥ పండితుకంఠెముంగగను♦బంతుఘ, నాతసికన్నముంసగా |
నుండెను రాజఘట్టమున ♦నుత్తముడాయయగాపుబాసు; పూ |
ర్వాండుడు పూర్వదిక్శిఖర♦ దానఘరోహణ సేయుచుండనే | ॥
దండలుగొంచు దండలుగ♦ దాజనకోటియుజేరె నాయెడ౯

ఉ॥ స్వస్తిదగన్మహాత్మునకు ♦ భారతదేశనవప్రపక్ష, క |
భ్యస్తనవీన రాజ్యపరి♦పాలన మార్గవిలాస వృత్తికి౯ |
న్యస్తసమస్తనాగరక ♦నాయకమస్తకసత్యసూక్తికి౯
నిస్తులభక్తిసంభరిత ♦నిశ్చలతన్ మనసార ప్రమొక్కెద౯ ॥

తే॥ గీ॥ అనుచు జోహారుగావించి ♦ యుబరు హార |
మాత్మకనులకు నద్దుచు ♦ నధిక ప్రీతి |
జవహ్యారాదరిమనుచె నాంజాతి పితకు |
జతిని జనులు మహాత్మకు ♦ జేయనంగ ॥

ఉ॥ స్నానముజేసి శాస్త్రవిధి ♦జానగుప్తకర్మము రాఘుదాసును౯ |
మానుగ దేవదాసుమును ♦మానవిధి౯ బొసరింప నాత్రితో |
గానముజేసి రాజనుల ♦కంఠములా శుభవేళయామునా |
సోనలనాసినీటిపయి ♦ సోలెడిహంసలగాన మోయసన్ ॥

సీ॥ భారతీయులఘోర పారతంత్ర్యమురూపు
ముమ్మందు చూపిన ♦ ముకురతలము |
తెల్లవారల స్వార్థ♦ తీవ్రనస్వరూపంబు
పొలుపొంద బూచిన♦ కలుషతరువు |
హిందు ముస్లిముసంఘ♦మందు నేకత్వంబు
లలమించు కాకలు ♦ వెలయు తావు |

హింసాపథంబుల ♦ ధ్వంసంబొనర్చెడు
శ్రేమవాది మాహాత్మ్య ♦ పెరుగు నెలవు।

తే॥ గీ॥ దివ్యమౌ స్వతంత్రతతికి ♦ దెల్లనుముగు ।
వేసి ఘోషానుగనరాక ♦ వేయు సీమ ।
అట్టిదగు దక్షిణాఫ్రికా ♦ నలుగు నేత ।
రుస్తుమే తెంచె బహుళార్తి ♦ రుద్ధగళుడు ॥ 255

ఉ॥ జాతిమతాదిభేదములు ♦ చక్కికిబోవక సర్వమానవుల్ ।
భ్రాతలటంచు జాటియును ♦ రాగసముజ్జ్వల నిత్యజీవిత ।
ప్రాతముఖండఖండముల ♦ వారల దైనిక జీవితాలకున్ ।
నూతనశోభ నిచ్చిన మ ♦ నోహర దీపిక యారిపోయెనే॥

ఉ॥ ఒక్కటదేహమందెటు నె♦ట్టో తనత్యాగతతీత్ప్రభావమున్ ।
చిక్కటిలంగ జేసి, తను ♦ బ్రేమను ముట్టినవారి నెల్లరన్ ।
మక్కువ దత్ప్రభావయుత ♦ మాన్యతజీవుల జేయుచున్న తా ।
నక్కట స్వప్రభావహతి ♦ నారయ నీవిధి భస్మమాయెనే॥

చ॥ అనుచును దుఃఖపూరిత మ♦హార్ణవమందు మునింగిపోనికన్
మానముగలంగియున్న నాడె ♦ మున్నన రాఘవరామ కీర్తనం ।
బును నొకవాతపోత మహిమా♦ప్తిని నొద్దున కెక్కునాశయా ।
లను నొకసైకతస్థలిని ♦ నట్టెటి జేరి నిమీలితాక్షుడై

ఉ॥ ఉండెను ప్రార్థనోన్ముఖత ♦ నోసినకాలము, రామనామమున్
దండిగ బారవశ్యపర ♦ తన్ ధ్వనియించిరి, దానియంత ము ।
న్నెండు వచింపకాజనము ♦ లుత్సుకతందగ, సంజప్రార్థనల్ ।
మెండుగ జేయువాడటు ♦ మేలుగ గాకని యేగిరింపక ॥

శా॥ సాయంకాలమునందు, సన్మతినినా ♦ సాధూత్తముండెట్టులన్ ।
చేయున్ ప్రార్థనలోకనాయకుని నన్ ♦ జిత్తాబ్జముల్విప్పి, త ।
న్మయుడై స్వామి, మిళిందరూపమున నా ♦ దివ్యాబ్జమాధుర్యలో ।
లాయత్తుండగునట్టులట్టులె యొన ♦ ర్చన్ జేసి తాప్రీననై ॥ 260

సీ॥ తెలతెలవారగా ♦ దివ్యతరంగిణిన్
యమునలోస్నానంబు ♦ లమరఁ జేయుఁ
జేసి పావననది ♦ చెలువంపుజలముల
నన్నిదిక్కులయందు ♦ న మరఁ జల్లు।
జల్లి సుందరపుష్ప ♦ సౌభాగ్యములవెల్గు
హారంబులంజక్క ♦ నమరఁగట్టు।
గట్టి కావునకివ్వి ♦ ఘనమోదమొనగునో
యాపట్టులందీసి ♦ యమరఁ జదువు।

తే॥ గీ॥ జదివి నేడెనంచయనంబు ♦ సకలజనులు।
బారులందీర్చి మోములు ♦ వాడియుండ।
వచ్చుచున్నారుదూరాన ♦ వఱలుకారు।
చకచకలు వారిరాకను ♦ జాటుచుండె॥

ఉ॥ అక్కట! ధర్మవీరువలె ♦ నామహాసీయుని చావువిన్న నే।
నిక్కము దేహమున్ విడువ ♦ నేరకయుంకుటలిట్టిపాపమున్।
స్రుక్కకచూచుచుండుటకె ♦ చోద్యములారయ దేవుకార్యనుం
దెక్కడగన్నద్వంద్వములె ♦ యేర్పడునంచొకభక్తుడాడగాన్॥

సీ॥ ముప్పదేడులు విజ్ఞ ♦ లొప్పగ దేశపు
స్వేచ్ఛకై యుద్యమాల్ ♦ చేయురీతి।
కరుడుగట్టి రవంత ♦ కదలింపగారాని
యాచారముల నెల్ల ♦ నూచు విధము।
రవి యస్తమింపని ♦ రాజ్యపాయువపల్లి
నొక్కుమ్మడిగదల్ప ♦ నోపు విధము।
సకల సద్గుణముల ♦ నొకపరి సభ్యాస
మొనరించు నొకమతి ♦ నొప్పుపంథ।

తే॥ గీ॥ రాత్రియుండెల్ల మదినెంచి ♦ నేత్రములను।
నేకధారగ నశ్రుల ♦ నెలమిగార్చి।

భారతీదేవి వాగ్గ్వనిఁ జలపిపాసు |
శ్రీసరోజినివచ్చె లోకరంజనముగ ||

ఉ॥ హైందవుడన్న నామము మహమ్మదువారివిధానమమ్ములన్ |
గ్రందగ కష్టకాలములఁ గాచె, హితంబులఁ గూర్చె బ్రేమతో, |
వందనయోగ్యులందుఁ గడువంద్యుఁడు కీర్తిని నామ గౌరవం |
బొందగఁ జేయువాడనని పొక్కుచు నగ్బరు హైందవేగిలిన్ ||

సీ॥ హిందువుల్ హెచ్చుగా నుండు నీ మారాజ్య
మందేసు సఖ్యము నంద లేదె? |
మీరాజ్యములలోన మేలొని యుండుచు
మావారు ప్రేమతో మనుట లేదె? |
మానమందఱముకూడ నోసరఁగ హైందవ
బీబీకి సాటిగా వెలయవలదె? |
మీరామవాసుని మెచ్చి మా తానీషు
యేటేటనుత్సవాలేల మీఁ జేయు |

తే॥ గీ॥ మాంసమందున మాంసంబు మనము మీర |
లనుచు ననురాగవిభవంబు దనరఁ జూప |
జారు విభవాన జెండాను జంద్రరేఖ |
వెలుఁగనైజాము రాయబారిలువచ్చె ||

ఉ॥ మంత్రులవర్గమా యెడల మాన్యగుణాన్విత రాజ్యకోవిదున్ |
తంత్రితమో వినాశకర ధార్మికసూత్రవిధాతృపూరుషున్ |
యంత్రితవితండవాద పరిహాస వినిర్గత జీవితాశయున్ |
మంత్రివరేణ్య పూర్వులయి మానుగ వచ్చిరి గౌరవింపగన్ ||

ఉ॥ అంతన రామదాసుడును నాతని తమ్ముడు దేవదాసుడున్ |
వంతగలంగుచున్ యమున వారిని స్నానమొనర్చి భక్తితో |
నంతట బాపునస్తులట నగ్నిహుతంబవ, శేషభాగమ
త్యంత విరాగభావసహితాదరయుక్తిని బ్రోగుసేయఁగన్ ||

సీ॥ సత్యాగ్రహంబుల • జన్మ తావలములు
ధర్మదేవత మెట్టు • స్థానములును ।
పారతంత్ర్యమడంచు • పటుయంత్రశాలయముల్
లోకకళ్యాణ దీ • క్షాకరములు ।
సత్యాగ్రహోదార • జలములూరెడిచోట్లు
హాస్య శాంతఫలిత • లలరుతరులు ।
ఋజుమార్గగమన • సంస్కృతి విరాజితములు
దారిద్ర్యదుఃఖుల • తపసు ఫలము ।
తే॥ గీ॥ లై వెలుంగు మహాత్మ దేహంబులోని ।
వివిధ కంకాళశేషముల్ • వేలు వేలు ।
రామనామాంకితంబైన • రాగిపాత్ర ।
బోవుసేసిరి కన్నీరు • పొరలి పారగ ॥

ఉ॥ ఎన్నడొ వచ్చి తర్జనగ గెలుచు • నీశ్వరకర్తృక భస్మరాసులన్ ।
గన్న నభారతీయులకు • గంబు ముఖంబున దాల్తురిప్పుడున్ ।
మన్నన బ్రేమయుష్టిని గ్ర • మంబుగ ద్యాగమహాగ్నిభస్మమై!
చెన్నుగ హిందుముస్లిముల • స్నేహము వృద్ధిల జేసె నీతడున్ ।

ఉ॥ కావున భస్మరాసులను • గాంచుచు భావితరాల వారికి ।
శ్రీవసుధాస్థలిన్ వెలయు • నీ మొదరాని జనాళికిన్ దగన్ ।
సేవలొనర్పగోరు, పర • సీమలనుండెడి యేకలవ్యులౌ ।
సేవకపాళికిన్ బ్రియత • జేర్పను సంపుటలనింత మూతలన్ ॥

సీ॥ స్వచ్ఛచారిత్రంబు • వఱలునిట్టులెయనగ
ధవళకాంతుల గడుం • దనరుదాని ।
సకలదోషంబులీ • సంపర్కమునబోవు
నన బాపగృహముల • నొనరుదాని ।
బుణ్యపూరుషులందు • బొలుపారునభిమాన
పూజ్యస్థలంబున • బొలుచుదాని ।

దేశసేవకులెల్ల • దేనిచే మాతను
బూజించి చరితార్థ • మునుగనుదురొ।

తే॥ గీ॥ అట్టి మేలైనఖద్దరు • నధికభక్తి।
సంచాలన్నేసి యవ్వాసి • జక్కనత్తి।
పుణ్య భస్మంబు దేశాల • బోలునంప।
ననుచు సింపిరి జనముల • నిత్యాంతిభక్తి॥

ఉ॥ ఆగుడి యేదియో యిటుల • నద్భుతవేగపరీతగామియై!
యేగెను భస్మరాశికిట • నించుక క్రిందుగ, నద్ది వృశ్చికం।
బోగెడపక్షి ముఖంబు మన కొయ్యనజూపక యెక్కడెక్కడో
దాగుచు బాపకృత్యముల దారొక్కనుదుష్టుని చిత్తమట్టులన్।

తే॥ గీ॥ అనిననాపిరి భస్మపు • యత్నమపుడు।
భస్మరాశికి నడుగున • బట్టి తిగచు।
వేగనావిష్కరించిరి • విజ్ఞబోటు।
బెట్టుకొనినట్టి యొక గుండు • భీతిగదుర।

తే॥ గీ॥ దిక్కులేనట్టిగనులలో • దేటలేక।
పోల్పగారానిరూపన • బొలుచుచుండి।
యాతనందుడియెల్లెల్లొ • యులరుచున్న।
మానవైతివి నీదుష్ట • మతిని గుండ!॥

తే॥ గీ॥ భస్మమందుననీవిట్లు • వఱలుచుంట।
నగముపాసెను నీపాప - జాతి కలుష।
మికను నాగంగజలముల • నకటమిశ్ర।
మైన మిగిలిన నగమది • యణగదొక్క॥

క॥ అనుచును గలగల జెలగుచు।
జనములు జలజలను గనుల • జలములు గలుగన్।
మనముల గలకలు దొలగగ।
ననువున దుదిపనుల మరల • నలరిరి కలకన్॥

తే॥ గీ॥ అట మహాత్ము సంచయనంబు♦నాగు వసట!
జెందుచుండియు జనములు ♦ సేయుబూర్తి ।
దేవదాసిట్లు పలుకంగ ♦ దివిరెనప్డు ।
మనమునందలి దుఃఖంబు ♦ మాటుసేసి ॥

సీ॥ అవధరింపుండయ్య ♦ యార్యసతములార !
దేశసేవాసక్త ♦ ధీరులార !।
దేహంబుదాల్చి వ♦ర్తించు త్యాగములార !,
మర్ధింతాఖిలదోష ♦ మహితులార !
నియమిత జీవితా♦శయ నిత్యగతులార !
ధర్మతత్పర మనః♦కర్ములార !।
ప్రేమనిర్జితశత్రు ♦ భీకరగుణులార!
రాజ్యలక్ష్మీ నూత్న ♦రసికులార! ।

తే॥ గీ॥ హిందు ముస్లిము స్నేహ మ♦హీజ మృదుల ।
పుష్పదోహదకరధీర ♦ పురుషులార! ।
నాదువచనంబులింక మ♦నస్సరోజ
సీమలందున వెలుగొంద ♦ జేయురయ్య ॥

ఉ॥ ఘోరపుగార్యమీయెడల ♦ కొలుద్రవిధాన్ సమకూడె నెవ్వరీ ।
తీరున లోకపూజ్య శుభ♦దేహము భూమిని వ్రాలెనంచు,నా
కూర్చిరుడు కుటిలవిధిని ♦ రూఢిమొనర్చుట సాధ్యమానటం ।
చూరయనెంచినారలహా♦హా కడు మానసవీధి ప్రీలెడుర్ ॥

తే॥ గీ॥ మా గురూత్తముడందిన ♦ మరణమునకు ।
వగవ, దైవసంపత్తితో ♦ నలుగు నతడు ।
విశ్వాదర్శిత సర్వోప♦దేశు డగుచు ।
నమలుడౌచు స్థిత ప్రజ్ఞు♦డై చెలంగె ॥

ఉ॥ ఈకడుకష్టకాలమున ♦నియ్యెడ మాకును, నెల్లవారికిన్ ।
శోకమడంగగా గమల♦ సోదర కోమల చిత్రసీమలన్ ।

ప్రకట పవిత్రసుస్నానముల ♦ బంధుహితాళికిబంధుకోటికిన్।
లోకహితైకకాంక్షులకు ♦ లోలితబాలితకోటికిన్ దగన్॥

ఉ॥ ఈతటి వందనమ్ములివి ♦ యే కొనుడయ్య మదీయ చిత్తమం।
దాతత దుఃఖదుస్సహ, మ ♦ హానల దీప్తియహర్నిశంబులు।
న్నూతల నూచుచున్నదిక ♦ యూఢిని గొన్నిదినాలు పోగనే।
జాతును జాబులొండటికి ♦ జొప్పడ జేర్పతమింపుడీతటిన్॥

ఉ॥ ఇప్పుడు మంత్రియుక్తముగ ♦ నీస్థలమందున బాపుదేహమున్।
నిప్పులభస్మమై యొసిక ♦ నీటుగ దీసి ప్రయాగసంగమం।
దెప్పు పుణ్యతోయముల ♦ నవ్విధి మిశ్రము సేయువారమా।
తెప్పక యల్పకాలమున ♦ దాపక చాటెదనున్నసీమలన్॥

ఉ॥ ఆరక యొక్కపద్ధతిని ♦ నన్నిదితీర బహునాల్గుగంటలో।
ప్పారెను గీతజాలలు వి ♦ హాయసవీధులవిభ్రమింపగా।
సార మహీసురప్రవర ♦ చారుసునాదపదానుకార శో।
భారమణీయమై శ్రుతులు ♦ పావనగీతిలు కొప్పుచుండగాన్॥

ఉ॥ ఆతతి మీరలందఱును ♦ నాదరపూర్తిచే తపద్యులై।
వీతవిరోధులై సుజన ♦ బృంద సుహృజ్జనకోటిగూడి యా।
పూతప్రయాగ తీర్థమున ♦ బూజ్యునకంత్యనమస్క్రియల్దగన్।
జేతమెలర్ప మాతకును ♦ జేయుదమింతుక చింతవీడగన్॥

తే॥ గీ॥ అనుచు వచియించి దేవదా ♦ సఢక శోక।
మగ్నమానసుడై నిల్చె ♦ మాటరాక।
చూచువారెల్ల దుఃఖంబు ♦ చూపులంద।
నాపి మనముల నిటులెంచు ♦ చటిగిరంత॥

చ॥ కలదు సనాతనంబగుచు ♦ గల్మలతావలమైనతోట, యం।
దలరుల తీవలన్ గణన ♦ కందువు, మాలులు నుంచు రెండటో।
వలపున రెండువేల శుభ ♦ వర్షములందుల కొక్క పూవు నీ।
గల ఘనపారిజాతలత ♦ గల్గుసు నద్దియు బూసె నీతటిన్॥

ఉ॥ అశుభమైనకాని భువి ♦ నంతను ఖండవిఖండభూములన్
దాశలవ్యాప్తమైతనరి ♦ నాథ్యులనేకులు ఫూవునంద మం ।
దాశను జేరి మార్దవము ♦ నారసి ముగ్ధత జెంద, మాలియే ।
నాశమొసర్పబూనుట వి♦నన్నహింయింపగ నెట్లు సాధ్యమా ॥

ప్రథమాశ్వాసము-సంపూర్ణం.